




# అక్షరకలం

epaper. aksharakalam. com

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

సంపుటి : 19 సంచిక : 174 | 19-09-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


## 22ఏ భూములపై సర్కార్
# కీలక నిర్ణయం..



- సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!
- చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్
- ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం
- భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన
- క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి
- పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

**తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది.**

దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ ఛైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.




### ఢిల్లీ పాఠశాలలకు వరుస బాంబు
## బెదిరింపులు.. పోలీసుల ముమ్మర తనిఖీలు..

దేశ రాజధాని ఢిల్లీలో పాఠశాలలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఇవాళ (శుక్రవారం) మయూర్ విహార్ ఫేజ్-1లోని బలరామ్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర భద్రతా బృందాలు పాఠశాల వద్దకు చేరుకున్నాయి. ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారుల ప్రకారం.. ఉదయం 8.40 గంటలకు పాఠశాలలో బాంబు ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే భద్రతా బృందాలు పాఠశాలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించాయి. పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదులు, కారిడార్లు, ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

2



### సృష్టి ఉన్నంతవరకూ ధర్మం
## ఉంటుంది.. సమస్త సంతోషానికీ అదే మూలం: మోహన్ భాగవత్

'ధర్మం' అనేది కేవలం వృద్ధాప్యానికి మాత్రమే పరిమితమైనది కాదని, మనిషి జీవితం ప్రారంభం నుంచి అంతం వరకూ తోడుగా ఉండేదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఇవాళ (శుక్రవారం) నిర్వహించిన 'యువ ధర్మ సంసద్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సాధారణంగా ధర్మం గురించి వృద్ధులే మాట్లాడతారనే భావన ఉన్న నేటి రోజుల్లో, యువత 'ధర్మం' గురించి ఆలోచించడం, చర్చించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు.

2




### పాస్‌పోర్ట్ నిబంధనల్లో
## మార్పులు.. కొత్త రూల్స్ ఇవే..

పాస్‌పోర్ట్ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా 15 ఏళ్లలోపు పిల్లల పాస్‌పోర్ట్ చెల్లుబాటు గడువును పరిమితం చేసింది. అంటే మారిన నిబంధనల ప్రకారం.. 15 సంవత్సరాలలోపు పిల్లలకు జారీచేసే సాధారణ పాస్‌పోర్ట్ గడువు ఐదేళ్లు లేదా 18 ఏళ్లు నిండే వరకు(ఏది ముందైతే అది) చెల్లుబాటవుతుంది.

### తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్..
## నీటి నిల్వలు భారీగా తగ్గాయి



తెలంగాణ ప్రజల ముందున్న ఎల్‌నినో సమస్యను అత్యంత తీవ్రంగా చూడాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎన్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై లఘు చర్చ మొదలైంది. మంత్రి ఉత్తమ్ చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య విరామాలు పెరగడం జరుగుతోందన్నారు. దీని ప్రభావంతో జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని తెలిపారు ఏర్పడుతోందన్నారు.

2



2

## తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. సీతక్క కీలక వ్యాఖ్యలు

ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై కూడా ఉంటుందని.. ఇది కేవలం రాష్ట్ర సరిహద్దులకే పరిమితమైన పరిస్థితి కాదని మంత్రి సీతక్క అన్నారు.

### హరీశ్ రావు బంధువు భూములను
## పరిశీలించిన కాంగ్రెస్ ఎంపి బృందం



2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్సీల బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆ గ్రామ శివారులోని సర్వే నంబర్ 271లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ రావు బంధువు హనుమంతరావుకు చెందిన 6 ఎకరాల 2 గుంటల అసైన్డ్ భూములను ఈ బృందం పరిశీలించింది.

### ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం
## నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు

2



తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్?పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్?పై పోటీ చేసినప్పటి నుంచి దానం శాసన సభ సభ్యత్వంపై అనర్హత వర్తిస్తుందని సంచలన తీర్పు వెలువరించింది.

### జగన్నాటకంతో ఒకరిని ఒకరు
## కాపాడుకుంటున్నారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై మహేశ్వర్ రెడ్డి ఫైర్

2



గత ప్రభుత్వంలో లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. మరి కేసులు పెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈరోజు(శుక్రవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఆ భూమిని ఎందుకు తిరిగి తీసుకోవడం లేదని నిలదీశారు. 23 లక్షల ఎకరాలు భూ మార్పిడి జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారని.. ఆ రిజిస్ట్రేషన్‌లను ఎందుకు రద్దు చేయడం లేదని అడిగారు. గతంలో ధరణి, ఇప్పుడు భూ భారతితో లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెబుతున్నారన్నారు.

# మొదట ఓట్ చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

## బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయి

## తర్వాత పార్టీల గుర్తులను తొలగిస్తారు

## ప్రజల తీర్పును ఈసీ కాలరాస్తున్నది..

## లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

ఇంటర్‌నెట్ డెస్క్: అక్షరకలం ప్రతినిధి

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)పై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. పశ్చిమ



బెంగాల్‌లో వచ్చే నెల 6న జరగనున్న ఉప ఎన్నికల నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ పేరు, పువ్వులు–గడ్డి గుర్తును ఈసీ తాత్కాలికంగా ఫ్రీజ్ చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. 'మొదట ఓట్లను చోరీ చేశారు. తర్వాత ప్రభుత్వాలను చోరీ చేశారు. ఇప్పుడు పార్టీని దొంగిలిస్తున్నారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు. దేశంలో ప్రజాస్వామ్యం దిగజారిపోతోందనడానికి తాజా పరిణామాలు నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ముందుగా బీజేపీ, ఎన్నికల సంఘం చేతులు కలుపుతాయని, తర్వాత పార్టీల గుర్తులను తొలగిస్తారని ఆయన మండిపడ్డారు. గతంలో శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విషయంలోనూ ఇలాగే జరిగిందన్నారు.

### ప్రజల తీర్పును ఈసీ కాలరాస్తున్నది..

ప్రజలు ఇచ్చిన తీర్పును కాపాడాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని, కానీ.. అందుకు విరుద్ధంగా ప్రజల తీర్పును మార్చే శక్తులకు ఈసీ సహకరిస్తోందని రాహుల్ విమర్శించారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని కోరుకునే ప్రతి పార్టీ, ప్రతి ఓటరు కోసం తాము పోరాడుతున్నామని పేర్కొన్నారు. కాగా.. గురువారం రాత్రి జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల్లో పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్ ఉప ఎన్నికల్లో టీఎంసీ పేరు, పువ్వులు–గడ్డి గుర్తును ఉపయోగించరాదని టీఎంసీని ఎన్నికల సంఘం ఆదేశించింది. మమతా బెనర్జీ వర్గం, బెంగాల్ ప్రతిపక్ష నేత రితబ్రత బెనర్జీ వర్గం రెండూ టీఎంసీ పేరుతోనే అభ్యర్థులను బరిలోకి దించాయి.

### ప్రధానికి జ్ఞానేశ్ కుమార్ బర్త్‌డే గిఫ్ట్..

ఎన్నికల సంఘం విధించిన గడువు శుక్రవారం ఉదయం 11 గంటలకు ముగియడానికి ముందు మమతా బెనర్జీ వర్గం ప్రత్యామ్నాయ పార్టీ పేరు, గుర్తును సమర్పించింది. అయితే, ఎన్నికల సంఘం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుపై మమత వర్గం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతకుముందు గురువారం కాంగ్రెస్ కూడా ఈసీ చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది. టీఎంసీ గుర్తును కాలరాయడం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అర్ధరాత్రి పుట్టినరోజు కానుక సమర్పించారని విమర్శించింది.

# ఢిల్లీ పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు.. పోలీసుల ముమ్మర తనిఖీలు..

న్యూఢిల్లీ:

దేశ రాజధాని ఢిల్లీలో పాఠశాలలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. ఇవాళ (శుక్రవారం) మయూర్ విహార్ ఫేజ్–1లోని బలరామ్ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, ఇతర భద్రతా బృందాలు పాఠశాల వద్దకు చేరుకున్నాయి. ఢిల్లీ ఫైర్ సర్వీస్ అధికారుల ప్రకారం.. ఉదయం 8.40 గంటలకు పాఠశాలలో బాంబు ఉన్నట్లు సమాచారం అందింది. వెంటనే భద్రతా బృందాలు పాఠశాలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించాయి. పాఠశాల ప్రాంగణంలోని తరగతి గదులు, కారిడార్లు, ఇతర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈ వారంలోనే ఢిల్లీలోని పలు ప్రముఖ పాఠశాలలకూ బాంబు బెదిరింపు ఈ–మెయిళ్లు వచ్చినట్లు పోలీసు అధికారులు తెలిపారు. చాణక్యపురిలోని బ్రిటిష్ స్కూల్, ధౌలా కువాన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్, లోధీ ఎస్టేట్‌లోని సర్దార్ పటేల్ విద్యాలయం, ఎయిర్ ఫోర్స్ బాల్ భారతి స్కూల్, కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌కు బెదిరింపు ఈ–మెయిళ్లు వచ్చినట్లు వెల్లడించారు. ఈ ఈ–మెయిళ్లన్నీ పంజాబీ భాషలో ఉన్నట్లు అనుమానిస్తున్నామని చెప్పారు. పాఠశాలలతో పాటు పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, కోర్టు సముదాయాల వద్ద పేలుళ్లు జరుగుతాయని దుండగులు హెచ్చరించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 29 వరకు ఢిల్లీ మెట్రో, రైళ్లలో ప్రయాణించవద్దనీ ఈ–మెయిళ్లలో ఉన్నట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అయితే, బెదిరింపులు వచ్చిన ప్రతి ప్రాంతానికీ భద్రతా బృందాలు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆయా పాఠశాలలు, కార్యాలయాల వద్ద ముమ్మరంగా తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించారు. తనిఖీల్లో ఎలాంటి బాంబులు లభ్యం కాలేదని పేర్కొన్నారు. కాగా, ప్రస్తుతం బలరామ్ పబ్లిక్ స్కూల్‌లో తనిఖీలు కొనసాగుతున్నాయి. తనిఖీలు పూర్తయిన అనంతరం అధికారులు మరిన్ని కీలక వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

# సృష్టి ఉన్నంతవరకూ ధర్మం ఉంటుంది.. సమస్త సంతోషానికీ అదే మూలం: మోహన్ భాగవత్

ఉజ్జయిని (మధ్యప్రదేశ్),

'ధర్మం' అనేది కేవలం వృద్ధాప్యానికి మాత్రమే పరిమితమైనది కాదని, మనిషి జీవితం ప్రారంభం నుంచి అంతం వరకూ తోడుగా ఉండేదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ఇవాళ (శుక్రవారం) నిర్వహించిన 'యువ ధర్మ సంసద్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సాధారణంగా ధర్మం గురించి వృద్ధులే మాట్లాడతారనే భావన ఉన్న నేటి రోజుల్లో, యువత 'ధర్మం' గురించి ఆలోచించడం, చర్చించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయన అన్నారు. గీత, రామాయణాలను రిటైర్ అయిన తర్వాతే చదవాలనే అపోహ సమాజంలో ఉందని, కానీ అది ఎంతమాత్రం నిజం కాదని భాగవత్ చెప్పారు. ధర్మం ఆధారంగానే విశ్వం నడుస్తుందని పేర్కొన్నారు. 'ప్రతిదీ నా నియంత్రణలోనే ఉంది, నా ప్రకారమే జరగాలి' అనే అహంకారంతో నడుచుకునే వ్యక్తి తీవ్రమైన భ్రమలో పడతాడని, అలా అనుకోవడం పొరపాటని హెచ్చరించారు. ధర్మాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలంటే ముందుగా మనస్సులో ఉన్న పాత, స్థిరపడిపోయిన అపోహల నుంచి బయటపడాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ పిలుపునిచ్చారు.

# పాస్‌పోర్ట్ నిబంధనల్లో మార్పులు.. కొత్త రూల్స్ ఇవే..

ఇంటర్నెట్ డెస్క్:

పాస్‌పోర్ట్ నిబంధనల్లో కేంద్ర ప్రభుత్వం పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా 15 ఏళ్లలోపు పిల్లల పాస్‌పోర్ట్ చెల్లుబాటు గడువును పరిమితం చేసింది. అంటే మారిన నిబంధనల ప్రకారం.. 15 సంవత్సరాలలోపు పిల్లలకు జారీచేసే సాధారణ పాస్‌పోర్ట్ గడువు ఐదేళ్లు లేదా 18 ఏళ్లు నిండే వరకు(ఏది ముందైతే అది) చెల్లుబాటవుతుంది. 2012 తర్వాత తొలిసారిగా సాధారణ పాస్‌పోర్ట్ ఫీజులను సవరించింది ప్రభుత్వం. ఈ ఏడాది జులై 1 నుంచి పాస్‌పోర్ట్ దరఖాస్తు రుసుముల్లోనూ సవరణలు అమల్లోకి వచ్చాయి. 18 ఏళ్లు పైబడిన వారికి 36 పేజీల సాధారణ పాస్‌పోర్ట్ కొత్తగా తీసుకునేందుకు లేదా రెన్యువల్ చేసుకోవడానికి రూ.2,500 చెల్లించాలి. 60 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.3,500 రుసుము ఖరారైంది. తత్కాల్ విధానంలో 36 పేజీలకు రూ.5,000, 60 పేజీలకు రూ.6,000గా రుసుమును నిర్ణయించారు. ఇక.. 18 ఏళ్లలోపు పిల్లలకు 36 పేజీల సాధారణ పాస్‌పోర్ట్ కొత్తగా తీసుకోవడానికి లేదా రెన్యువల్ చేసుకునేందుకు రూ.1,750 చెల్లించాలి. తత్కాల్ విధానంలో ఇదే పాస్‌పోర్ట్‌కు ఈ మొత్తం రూ.4,250గా ఉంది. 15 నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న మైనర్లు పూర్తి పదేళ్ల చెల్లుబాటుతో కూడిన పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకునే కేటగిరీలోకి వస్తే, పెద్దలకు వర్తించే రుసుములే వర్తించనున్నాయి. కాగా.. 8 ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు కొత్త పాస్‌పోర్ట్ కోసం చేసే దరఖాస్తులపై 10 శాతం డిస్కౌంట్ యథాతథంగా కొనసాగనుంది. అయితే.. ఈ డిస్కౌంట్ రెన్యువల్ దరఖాస్తులకు వర్తించదు.

### ఇతర రుసుముల్లోనూ మార్పులు

పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నా లేదా డ్యామేజ్ అయినా మరలా కొత్త పాస్‌పోర్ట్ పొందేందుకు చెల్లించే రుసుములూ పెరిగాయి. 36 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.5,000; 60 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.6,000గా నిర్ణయించారు. పాస్‌పోర్ట్ ఆధారిత పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్(పీసీసీ), సరెండర్ సర్టిఫికెట్ తదితర సేవలకు రూ.750 చెల్లించాల్సి ఉంటుంది. కొత్త రుసుములు, నిబంధనలకు సంబంధించిన వివరాలను అఫీషియల్ పాస్‌పోర్ట్ వెబ్ పోర్టల్‌లో చెక్ చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# హరీశ్ రావు బంధువు భూములను పరిశీలించిన కాంగ్రెస్ ఎంపీ బృందం

సిద్ధిపేట,

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్సీల బృందం శుక్రవారం పర్యటించింది. ఈ సందర్భంగా ఆ గ్రామ శివారులోని సర్వే నంబర్ 271లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు బంధువు హనుమంతరావుకు చెందిన 6 ఎకరాల 2 గుంటల అసైన్డ్ భూములను ఈ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఈ భూమికి సంబంధించిన వివరాలను కొండపాక తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డిని ఈ బృందం విచారించింది. ఈ భూములకు సంబంధించిన రికార్డులు, పహాణీలతోపాటు పట్టాదారు వివరాలపై తహసీల్దార్‌ను ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రతినిధుల బృందం ఆరా తీసింది. ఈ భూముల కొనుగోలు, అసైన్డ్ భూముల వివరాలను ఈ సందర్భంగా ఆ బృందం పరిశీలించింది. ఈ అసైన్డ్ భూముల బదలాయింపు జరిగిందా? లేకా నిబంధనలు పాటించారా? అనే అంశంపై ఈ ప్రతినిధి బృందం వివరాలను సేకరించింది. హరీశ్ రావు మామ హనుమంతరావు భూములను పరిశీలనతో వెలికట్టలోని భూముల వ్యవహారం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది.

# తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. నీటి నిల్వలు భారీగా తగ్గాయి: మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్,

: తెలంగాణ ప్రజల ముందున్న ఎల్‌నినో సమస్యను అత్యంత తీవ్రంగా చూడాల్సిన అవసరం ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఎన్‌నినో ప్రభావం, తీసుకోవాల్సిన చర్యలపై లఘు చర్చ మొదలైంది. మంత్రి ఉత్తమ్ చర్చను ప్రారంభించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యం కావడం, వర్షాల మధ్య విరామాలు పెరగడం జరుగుతోందన్నారు. దీని ప్రభావంతో జలాశయాలు, చెరువుల్లో నీటి నిల్వలు తగ్గుతున్నాయని తెలిపారు. రైతుల పంటలు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ప్రజల తాగునీటి భద్రతపై ఒకేసారి ఒత్తిడి ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా విత్తనాలు వేసే కీలక సమయంలో వర్షం పడకపోవడం రైతుకు ప్రకృతి సమస్య మాత్రమే కాదని.. రైతు పెట్టుబడి, అప్పులు, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడిన జీవన్మరణ సమస్య అని మంత్రి చెప్పుకొచ్చారు. అందుకే ఈ అంశంపై రాజకీయ ఆరోపణలు కాకుండా.. వాస్తవ గణాంకాలు, శాస్త్రీయ ఆధారాలతో చర్చ జరగాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. గత ఏడాది ఇదే సమయానికి కృష్ణా బేసిన్‌లోని మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల లైవ్ స్టోరేజ్ సుమారు 333 టీఎంసీలు ఉందని.. ఈ ఏడాది అదే సమయానికి లైవ్ స్టోరేజ్ సుమారు 160 టీఎంసీలకు పడిపోయిందన్నారు. అంటే గత ఏడాదితో పోలిస్తే భారీగా నీటి నిల్వ తగ్గిందని తెలిపారు. ఈ పరిస్థితి రైతుల సాగునీటితో పాటు తాగునీటి భద్రతపైనా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో తాగునీరు, సాగునీరు, విద్యుత్ అవసరాలను సమన్వయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణపై ఎల్‌నినో ఎఫెక్ట్.. సీతక్క కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,

ఎల్‌నినో ప్రభావం తెలంగాణపై కూడా ఉంటుందని.. ఇది కేవలం రాష్ట్ర సరిహద్దులకే పరిమితమైన పరిస్థితి కాదని మంత్రి సీతక్క అన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో వచ్చిన మార్పుల కారణంగా ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడ్డాయని.. ప్రపంచవ్యాప్తంగా దీని ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. తెలంగాణలోనూ వర్షాభావ పరిస్థితులు.. నీటి లభ్యతపై ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఎల్‌నినో విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటల వైపు మళ్లాలని ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వరి సాగు విస్తీర్ణం తగ్గిందని.. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై సూచనలు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రైతుల కోసం తక్కువ నీటి అవసరమయ్యే పంటలను ప్రోత్సహిస్తూ కంటింజెన్సీ ప్రణాళికలను అమలు చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో తాగునీటి అవసరాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాల కోసం కాపాడుతున్నామని, కృష్ణా, గోదావరి బేసిన్‌లోని జలాశయాల ద్వారా ప్రజలకు తాగునీరు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. నీటి కొరతను ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు కార్యాచరణతో పనిచేస్తోందని ఇప్పటికే మంత్రులు వెల్లడించారు. అదే సమయంలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు అందించాలని సీతక్క కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు కూడా కీలకంగా మారుతున్న నేపథ్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటలు, తాగునీటి నిర్వహణ వంటి అంశాలపై కేంద్రం--రాష్ట్రం సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.

# జగన్నాటకంతో ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై మహేశ్వర్ రెడ్డి ఫైర్

హైదరాబాద్,

గత ప్రభుత్వంలో లక్షల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని.. మరి కేసులు పెట్టి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈరోజు(శుక్రవారం) అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. ఆ భూమిని ఎందుకు తిరిగి తీసుకోవడం లేదని నిలదీశారు. 23 లక్షల ఎకరాలు భూ మార్పిడి జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారని.. ఆ రిజిస్ట్రేషన్‌లను ఎందుకు రద్దు చేయడం లేదని అడిగారు. గతంలో ధరణి, ఇప్పుడు భూ భారతితో లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెబుతున్నారన్నారు. సెట్ పేరుతో వ్యవహారాన్ని సెట్ చేసుకోవాలని చూస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయల భూముల వివరాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ఫారెస్ట్ భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయని అడిగారు. జగన్నాటకంతో ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారని ఆరోపించారు. జ్యుడీషియల్ విచారణ జరిపించాలని.. తమ వద్ద ఆధారాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. తాము అడిగిన లక్షల కోట్ల రూపాయల అవినీతిపై మాట్లాడలేదన్నారు. జ్యుడీషియల్ విచారణ జరిపే వరకు బీజేపీ పోరాటం ఆపదని స్పష్టం చేశారు. పార్ట్ వన్ బీలో 5 లక్షల ఎకరాలు క్లియర్ చేశామన్నారని.. వాటికోసం ప్రత్యేక అప్లికేషన్లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆ ఫార్ములాను అందరికీ వివరిస్తే మిగిలిన 25 లక్షల ఎకరాలను కూడా రిలీజ్ చేసేందుకు అవకాశం ఉంటుంది కదా.. అందులో ఉన్న మతలబు ఏంటో ప్రభుత్వ పెద్దలు తెలపాలని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

వాళ్ల తరఫున పోరాడుతున్నాం: పాయల్ శంకర్

'22ఏ లో మీరు తప్పు చేయకపోతే మీకెందుకు భయం. మాకెందుకు సభలో మాట్లాడానికి సమయం ఇవ్వడం లేదు' అని బీజేఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ ప్రశ్నించారు. లక్షల మంది రైతుల భూములను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. నిషేధిత జాబితాలో కలిపి ఇబ్బంది పడుతున్న వాళ్ల తరఫున పోరాడుతున్నామని అన్నారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా 22ఏ బాధితుల కోసం ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేశామని పాయల్ శంకర్ వెల్లడించారు.

# ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు

హైదరాబాద్:

తెలంగాణ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్?పై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్?పై పోటీ చేసినప్పటి నుంచి దానం శాసన సభ సభ్యత్వంపై అనర్హత వర్తిస్తుందని సంచలన తీర్పు వెలువరించింది. దానం నాగేందర్ పై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు స్టే విధించింది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లు ఈ మేరకు స్పీకర్, కేంద్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు తెలిపింది.
తెలంగాణవార్తలు
అసలేం ఏం జరిగిందంటే..?
2023 తెలంగాణ అసెంబ్లీ బీఆర్ఎస్ టికెట్?పై ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్?లో చేరడంతోపాటు, సికింద్రాబాద్ లోక్ సభ స్థానానికి పోటీ చేశాడని.. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం అతడిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్?కు ఫిర్యాదు చేసింది. తెలంగాణవార్తలువిచారణ అనంతరం బీఆర్ఎస్ ఫిర్యాదును స్పీకర్ కొట్టివేశారు. స్పీకర్ నిర్ణయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం 2026, ఆగస్టు 21న తీర్పును కోర్టు రిజర్వు చేసింది. తొలుత సెప్టెంబర్ 16న తీర్పు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, తీర్పు సిద్ధం కాకపోవడంతో 18న ప్రకటించింది. పిటిషనర్ల వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం దానం నాగేందర్?పై అనర్హత వేటు వేసింది. దానంపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు స్టే విధించింది. హైకోర్టు తీర్పు తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాడా.. లేక ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక వస్తుందా అనేది స్టేట్ పొలిటికల్ సర్కిల్స్?లో హాట్ టాపిక్ గా మారింది.




# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి చాటాలి ..... ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**రాయికల్ సెప్టెంబర్ 18(అక్షర కలం):**

సామాజిక సమానత్వం కోసం పోరాడిన వీరనాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. జనగణనతో పాటు కులగణన చేపట్టిన రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో కుల సంఘాల



బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గీతా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కాటమయ్య రక్షణ కిట్లు శ్రీరామరక్షగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన గీతా కార్మికులందరూ పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఈత, తాటి మొక్కలను నాటారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రెండు ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలిపారు. పేద, మధ్యతరగతి రైతులు, ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, మాజీ వైస్ చైర్మన్ గంగ్ర రమాదేవి, అచ్యుతరావు, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, రాజిరెడ్డి, రాయికల్ పట్టణ, మండల నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

**...రామాజీపేట జడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేసిన సీఈఓ గౌతమ్‌రెడ్డి**



**రాయికల్ సెప్టెంబర్ 18(అక్షర కలం):**

మండలంలోని రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి, సీఈఓ శ్రీ గౌతమ్‌రెడ్డి శుక్రవారం సందర్శించి పాఠశాలలోని మౌలిక వసతులు, పరిశుభ్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వంటగది, పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంటగదిలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే ప్రదేశం వద్ద, నీరు నిలిచే ప్రాంతాల్లో సోక్‌పిట్‌ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్టాక్ రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రతతో పాటు మౌలిక వసతులను మెరుగుపరిచి, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని గౌతమ్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో రాయికల్ ఎంపీడీఓ, గ్రామ సర్పంచ్, పీఎస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నసంతర్పణ, కుంకుమ పూజతో భక్తిభావం

**....దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ**

రాయికల్ సెప్టెంబర్ 18(అక్షర కలం): రాయికల్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ, కుంకుమ పూజ కార్యక్రమాలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చనలు సమర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు 2,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ**

శ్రీ శివభక్త మార్కండేయ మందిరం, విశ్వపాలిని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని శుక్రవారం బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ,మాజీ జెడ్పీ చైర్మన్ దావా వసంత, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బొగ రాజేశం మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.
ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఉత్సవాల నిర్వహణకు దాతలు, భక్తులు, ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, రాయికల్ పట్టణ వైస్ చైర్మన్ తురుగ సౌజన్య శ్రీధర్, కౌన్సిలర్ ఏలిగేటి లతిక అనిల్, మచ్చ గంగా లక్ష్మి, శేఖర్,రాకేష్ నాయక్, బత్తిని మహేశ్వరి నాగరాజ్,పద్మశాలి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు, , యువజన సంఘం కార్యవర్గ సభ్యులు, విశ్వపాలిని సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు లో సీజనల్ వ్యాధులపై అవగాహన..

**పరిసరాల పరిశుభ్రతపై సూచనలు**




**ఇల్లందకుంట,సెప్టెంబర్18 ( అక్షర కలం ):**

ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిరిసేడు గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ప్రస్తుత సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రేనుకుంట్ల శ్యామల, ఉప సర్పంచ్ వంశీ, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ రోజా, సూపర్వైజర్ సుమతి, ఏఎన్ఎం రాజశ్రీ, ఆశ కార్యకర్తలు రజిత, మమత పాల్గొన్నారు.

## నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన .. పోలీస్ కమిషనర్ గౌస్ అలాం

**జమ్మికుంట, సెప్టెంబర్ 18 ( అక్షర కలం )**

: జమ్మికుంట పట్టణంలో జరగనున్న శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం



నాయిని చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ గౌస్ అలాం పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, వేగవంతంగా నిర్వహించేందుకు మూడు క్రేన్లతో నిమజ్జన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్ఐలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నాయిని చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి వసతి, లైటింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలు సమకూర్చనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు గణేష్ మండపాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం మరియు పోలీసు శాఖ జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు.

## ప్రజల భద్రతలో సిసి కెమెరాలు రక్షణ కవచాలు.. సీపీ గౌష్ ఆలం

**వీణవంక, సెప్టెంబర్ 18 ( అక్షర కలం ):**

వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో శుక్రవారం సీపీ గౌష్ ఆలం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతిష్ఠించిన గణేషున్ని దర్శించుకున్నారు. గ్రామపంచాయతీలో గ్రామస్థుల సహకారంతో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను, సీపీ గౌష్ ఆలం ఐపీఎస్, హుజూరాబాద్ ఏసీపీ మాధవి, గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ -అనిల్, ఉప సర్పంచ్ ఐలయ్య లు ఘనంగా ప్రారంభించారు. పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో స్వామి కంటి దావాఖాన జమ్మికుంట వారి రోగులను పరీక్షించి, సీపీ చేతుల మీదుగా కళ్లద్దాలను పంపిణీ చేశారు. ?అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. గణపతి నిమజ్జన శోభాయాత్రను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ?వీణవంక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన చిల్డ్రన్స్ పార్క్‌ను, వీణవంక గ్రామ సర్పంచ్ సరోజన- రాజేంద్రప్రసాద్ తో కలిసి సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ పులి వెంకట్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఇల్లందుకుంట ఎస్సై క్రాంతి కుమార్, ఎస్సై వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అశోక్, కొమురయ్య, కానిస్టేబుల్ రవి, శ్రీధర్, కోమల్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రణయ్, కోర్కల్ పాఠశాల, వీణవంక శిశు మందిర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీణవంక, కోర్కల్ గ్రామ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రాధాన్యత వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రుణాలు మంజూరు చేయాలి - జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 : ప్రాధాన్యత రంగాలకు, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, జిల్లాలో ప్రాధాన్యత రంగాల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం పురోగతి బాగానే ఉందని, అయినప్పటికీ ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని, అవసరమైతే రైతుల కోసం ప్రత్యేక మేళాను ఏర్పాటు చేసి రుణాలను అందించేలా చూడాలని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రౌండింగ్ కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పరిశ్రమలు, ఉపాధి కల్పన శాఖలు, బ్యాంకులు




సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడకుండా, రబీ సీజన్‌లో రుణాల కోసం వచ్చే రైతులకు అవసరమైన సహకారం అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకుల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై వెంటనే స్పందించి అర్హులకు ప్రయోజనం చేకూర్చేలా బ్యాంకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉన్న పక్షంలో అందులో అర్హులైన లబ్ధిదారులకు సహకారం అందించాలని సూచించారు. ప్రాధాన్యత రంగాలు, వ్యవసాయ రంగంలో పనితీరు తక్కువగా ఉన్న బ్యాంకులు ప్రత్యేక రుణమేళాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సెప్టెంబర్‌లోగా రుణమేళాలు నిర్వహించి, ఆయా బ్యాంకులకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. తదుపరి సమావేశం నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసిన ముగ్గురు ఉత్తమ పనితీరు కనబరిచిన బ్యాంకు అధికారులను సత్కరించాలని సూచించారు.మహిళా సంఘాలకు నిర్దేశించిన మేరకు రుణాలు మంజూరు చేయాలని, లక్ష్యాన్ని సాధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చీకోడ్, జగదేవపూర్, కోహెడ ఎస్బీఐ బ్యాంకులను బదిలీ చేయడానికి మరియు బ్యాంకింగ్ సేవలు లేని చెప్యాల, ఎల్లారెడ్డిపేట, కొండపోచమ్మ దేవాలయం రెవెన్యూ గ్రామాల్లో వద్ద నూతన బ్రాంచీలను ఏర్పాటు చేయడానికి వచ్చిన అభ్యర్థనలకు డీఎల్సీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో ఎల్డీఎం హరిబాబు, డిఆర్డిఓ రమేష్, అర్బిఐ ఎల్డిఓ వెన్న శ్రీనివాస్, ఎస్బిఐ ఆర్ఎం మారుతి, టిజిబి ఆర్ఎం రాజయ్య, ఏండిసిసిబి జిఎం శ్రీనివాస్, అర్ శెట్టి డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ కార్యాలయ గణనాధుని శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి....

**- భక్తి భావం ఉప్పొంగేలా పూజా కార్యక్రమాలు నిర్వహణ.....**

**- అదనపు కలెక్టర్ నగేష్ కలెక్టరేట్ ఉద్యోగులకు, సిబ్బందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

**మెదక్, సెప్టెంబర్ 18(అక్షర కలం)**

జిల్లా సమీకృతకలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించి బొజ్జ గణపయ్యకు జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గణనాధుడికి పుష్పాలు సమర్పించి, ప్రత్యేక పూజలు, హారతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో సాగాలని ఆకాంక్షించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం గణనాథుడి నిమజ్జనం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో అదనపు కలెక్టర్ నగేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అన్నదాన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ విజయలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారిని సింధు, కలెక్టరేట్ కార్యాలయ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# రోడ్డు భద్రతపై పటిష్ట చర్యలు చేపట్టాలి

సంపాదకీయం...

## విపక్షానికి రాహుల్ బలమా? బలహీనతా?

రాహుల్ గాంధీది భారత రాజకీయాల్లో ఒక నిలకడ లేని గ్రాఫ్! అది కొన్ని సార్లు పైకి, మరికొన్నిసార్లు కిందకి చలిస్తూ ఉంటుంది. అందుకే కాంగ్రెస్ పార్టీ గెలుపు అవకాశాలు సదా అనిశ్చితిలో ఉంటున్నాయి. దాని ప్రతికూల ప్రభావం 'ఇండియా కూటమి' మీద పనిచేస్తోంది. రాహుల్ ప్రాధాన్యతలు, ప్రవర్తన, మిత్రులతో సయోధ్య వంటి అంశాలు ఈ మొత్తాన్ని ప్రభావితం చేస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మీడియా, సెఫాలజీ సంస్థల అంచనాలకు మించి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలతో ఏర్పడ్డ 'ఇండియా కూటమి' మెరుగైన ఫలితాలు సాధించింది. దేశంలోని 16 ముఖ్య సెఫాలజీ సంస్థలు ఇండియా కూటమి సంఖ్య 150 దాటదని జోస్యం చెప్పినా, 240 స్థానాలు పొంది ఎన్‌డిఎకు గట్టి పోటీ ఇచ్చింది. 400 సీట్ల వారి కలల్ని కల్లలు చేసి, 290కి పరిమితం చేసింది. కానీ, తర్వాత జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి పక్షాలు దారుణంగా దెబ్బతిన్నాయి. సానుకూల ఫలితాలకు ఆస్కారమున్న మహారాష్ట్ర, హర్యానా, బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కూడా చతికిలపడ్డాయి. ఇందుకు ప్రధానంగా రాహుల్ (గ్రాఫ్) నిలకడలేని తనమే కాకుండా మిత్రపక్షాలతో కాంగ్రెస్ అనుసరించే అస్పష్ట వైఖరి, వ్యూహ వైఫల్యాలూ కారణమే! ఇదంతా బిజెపికి, అది నేతృత్వం వహించే ఎన్‌డిఎకి పరోక్షంగా మేలు చేస్తోంది. 'మా స్టార్ క్యాంపెయినర్ రాహుల్ గాంధీయే' అనే కొందరు బిజెపి నేతల వ్యంగ్య వ్యాఖ్యల్లోని 'హాస్యం' కన్నా వాస్తవికతే జనాల్ని ఎక్కువ ఆలోచింపజేస్తోంది. రాహుల్ గాంధీ రాజకీయ ప్రగతి సూచీ స్థిరంగా ఉండకపోవడానికి ఆయన ప్రాధాన్యతలు, ప్రవర్తనే కారణమని మేధావులు, రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తారు. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఎక్కువ జనాదరణతో ఉన్నారు. 2019 ఎన్నికల ముందరితో పోల్చి చూస్తే, 2024 ముందర పలు సర్వేల జనాదరణలో ప్రధాని అభ్యర్థిగా మోడీకి కొంత సమీపంలోకి రాహుల్ రాగలిగారు. అప్పటికి దేశాన్ని చుట్టేస్తూ ఆయన అడ్డంగా, పొడువుగా రెండు పాదయాత్రలు చేసి ఉన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థంగా ఎండగడుతూ పార్లమెంటులో చక్కని, ప్రభావవంతమైన ప్రసంగాలు చేస్తున్నారు. ప్రధాని మోడీకి, పారిశ్రామికవేత్త అదానీకి వీడదీయరాని బంధముందని చేసిన పార్లమెంట్ ప్రసంగం ఆకట్టుకుంది. కానీ, ఆ స్థిరత్వం 2024 ఎన్నికల తర్వాత కొనసాగలేదు. మారిన రాజకీయాల్లో నాయకుల అటెన్షన్ 24/7 గంటలు ప్రజలు ఆశిస్తున్న తరుణంలో, రాజకీయ ప్రక్రియ నుంచి రాహుల్ తరచూ 'సెలవుల'పై వెళ్లడాన్ని జనం వింతగా చూస్తున్నారు. 'ఇతనికి సీరియస్‌నెస్ లేదు' అనే వ్యాఖ్య జనంలో తరచూ వినిపిస్తోంది. భారత్‌లో పరిస్థితుల్ని ఎత్తిచూపుతూ విదేశాల్లో చేసిన విమర్శలు, వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన పలుకుబడిని, నిబద్ధతని కొంత ఇరకాటంలో పెట్టాయి. ఆ క్రమంలో కిందకు జారిపోయిన రాహుల్ 'ఇమేజ్ గ్రాఫ్' ఇటీవల మళ్లీ ఊర్ధ్వముఖంగా సాగుతోంది. పాలక ఎన్‌డిఎ



ఎదుర్కొన్న కొన్ని విపరిణామాలు, 'పేపర్ లీక్, 'చందాచోర్' 'జిడిపి గ్రోత్ రేట్ వివాదం' వంటి వాటిపై ప్రతికూలంగా వచ్చిన విస్తృత ప్రజాభిప్రాయం బిజెపిని ఇరుకున పెట్టడమే కాకుండా కాంగ్రెస్, దాని మిత్రపక్షాల విమర్శలకు కొంత వెయిటేజీ పెంచింది. ఈ సానుకూలతను రాహుల్ నిలకడగా కొనసాగించగలరా? తొందరపాటు, తొట్రుపాటు లేకుండా 'ఇండియా' మిత్రులతో వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తారా? అనే విషయంలో నమ్మకం కన్నా సందేహాలే ఎక్కువ. రాహుల్ ఈసారి కొంత వ్యూహాత్మకంగా వెళుతున్నట్టు కనిపిస్తోంది. ఇటీవల వివిధ సామాజిక వర్గాల మద్దతు కూడగట్టే అంతర్లీన 'సామాజిక సమీకరణం' (సోషల్ ఇంజినీరింగ్) కూడా ఆయన లెక్కల్లో ఉన్నట్టు సంకేతప్రాయంగా తెలుస్తోంది. 'శుద్ధీకరణ'ను తూలనాడే స్వరం, మనుస్మృతి భావజాల వ్యతిరేకత, విద్యార్థుల గాండ్రింపు –సమర్థన, కులగణనపై ఒత్తిడి.. అన్న ఈ నాలుగంశాలపై రాహుల్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఒకప్పుడు కాంగ్రెస్‌కు ఎంతో దన్నుగా ఉండి, కాలక్రమంలో, ముఖ్యంగా 2014 తర్వాత క్రమంగా దూరమైన దళితవర్గాల్ని పూర్తిగా తమవైపు తిప్పుకునే ప్రయత్నం జరుగుతోంది. 'దేశంలోనే అతిపెద్ద విపక్ష పార్టీ అధినేత (మల్లికార్జున్ ఖర్గే) కే ఈ గతిపడితే, ఇక దేశంలో సామాన్య దళితుల సంగతేమిటి?' అని రాహుల్ ప్రశ్నిస్తున్నారు. ఖర్గే పాల్గొన్న సభా వేదికను 'శుద్ధీకరణ' పేరిట ప్రక్షాళన చేసిన 'బిజెపి, ఆర్ఎస్ఎస్, దళిత వ్యతిరేక భావజాలం' అంతా ఒకటే అని ఆయన ప్రచారం చేస్తున్నారు. ఆ వరుసలోనే, మహిళా బిల్లు కంటితుడుపు చర్య చేసి, అమలును నిర్లక్ష్యం చేస్తున్న ఎన్‌డిఎది పురుషాధిక్య 'మనుస్మృతి' భావజాలమని, వారు మహిళల రిజర్వేషన్ అమలు చేయరనే వాదనను ఆయన జనంలోకి తెస్తున్నారు. 'ఛాత్రోంకీ గూంజ్' విద్యార్థులు, యువజనుల సదస్సులకు హాజరై బిగ్గరగా వారి అనుకూల స్వరం వినిపించడం ద్వారా జన్–జీ. జన్– ఆల్ఫాను ఆకట్టుకునే ప్రయత్నం రాహుల్ చేస్తున్నారు. దాదాపు ఒకటిన్నర దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు దూరమైన యువతను, ముఖ్యంగా కొత్త ఓటర్లను ఆకట్టుకుని, తమవైపు తిప్పుకునే వ్యూహంలో భాగమిది. తమ ఒత్తిడిపై దేశంలో కులగణనకు ఎన్‌డిఎ ప్రభుత్వం సిద్ధపడినా, ఒబిసిలకు న్యాయం చేయటం లేదనే విమర్శను కాంగ్రెస్ నాయకత్వం ఎత్తుకుంది. ఒబిసిలకు తాము అనుకూలమంటూ బిజెపి చేసుకునే ప్రచారం ఉత్తిదేనని, కులగణనలో ఎస్‌సి, ఎస్‌టిల మాదిరి బిసిలకు ప్రత్యేకంగా కాలమ్ పొందుపరచకపోవడాన్ని రాహుల్ తప్పుబడుతున్నారు. త్వరలో జరగనున్న ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించే ఒబిసిలను ఆకట్టుకునే ఆయన యత్నమిది. 'ఇండియా కూటమి' మిత్రులతో వ్యూహాత్మకంగా అడుగులేయటంలో కాంగ్రెస్ విఫలమవుతోంది.

---

### –అధికారులు సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి.

### --జిల్లా కలెక్టర్ ప్రియాంక.

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,18)

రోడ్డు భద్రత పై పటిష్టమైన చర్యలు చేపట్టి, సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో శుక్రవారం నిర్వహించిన రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ...జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో అవసరమైన సైనేజీలు, రోడ్డు భద్రతా సూచికలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల పరిసర ప్రాంతాలను పరిశీలించి, విద్యార్థుల భద్రతకు అవసరమైన చోట అదనపు సైనేజీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆర్అండ్‌బీ, పోలీస్, మున్సిపల్, గ్రామపంచాయతీ తదితర శాఖలు తమ పరిధిలోని రోడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రమాదాలకు కారణమయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు, రిఫ్లెక్టివ్ స్ట్రిప్స్ తదితర భద్రతా చర్యలను ప్రతిపాదించి అమలు చేయాలని సూచించారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి, వాటికి సంబంధించిన వివరాలను తదుపరి సమీక్షా సమావేశానికి సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. నిధులు అందుబాటులోకి వచ్చిన వెంటనే రోడ్డు భద్రతకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిక



రూపొందించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో క్షతగాత్రులకు సకాలంలో వైద్య సహాయం అందేలా అంబులెన్స్, లైఫ్ సపోర్ట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. 108 అంబులెన్స్ సేవలపై సమగ్రంగా సమీక్షించి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అంబులెన్స్‌ల సంఖ్య, వాటి సేవల లభ్యత, 24 గంటల అత్యవసర సేవల పరిస్థితి, ప్రమాద ప్రాంతాలకు చేరుకునే మార్గాలు తదితర అంశాలపై స్పష్టమైన వివరాలతో తదుపరి సమావేశానికి ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారులపై జరిగే ప్రమాదాల్లో తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎన్‌హెచ్ అధికారులతో సమన్వయం చేసి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు, అత్యవసర వైద్య సహాయక వ్యవస్థ, అంబులెన్స్ రూట్ ప్లాన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.రాబోయే గణేష్ నిమజ్జనం కార్యక్రమాల నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలీస్, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆర్అండ్‌బీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నారాయణపేట మున్సిపల్ పరిధిలో రోడ్లకు అడ్డగా ఉన్న చెట్లు, కొమ్మలను గుర్తించి అవసరమైన మేరకు తొలగింపు/కొమ్మల కత్తిరింపు చర్యలు చేపట్టాలని తెలిపారు. పూర్తిగా చెట్లను తొలగించకుండా, అవసరమైన మేరకు కొమ్మలను మాత్రమే కత్తిరించాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో గత నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాల వివరాలు, తీసుకున్న చర్యలు, ప్రస్తుతం చేపడుతున్న పనులు, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. తదుపరి రోడ్డు భద్రత సమీక్షా సమావేశాన్ని అక్టోబర్ మొదటి వారంలో, 14వ తేదీ లోపు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సమావేశానికి కేవలం వివరాలతో కాకుండా శాఖల వారీగా చేపట్టిన పనులు, పురోగతి, తదుపరి కార్యాచరణపై స్పష్టమైన ప్రెజెంటేషన్లతో అధికారులు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణయ్య, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, ఆర్టీవో మున్నీ, సీ ఐ శివ శంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ కృష్ణ చైతన్య, నేషనల్ హైవే అధికారి, తదితరులు పాల్గొన్నారు.

---

## తల్లుల ఆరోగ్యమే ఆరోగ్యవంతమైన తరానికి పునాది

### గర్భిణీలు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

### జిల్లా కలెక్టర్ ప్రియాంక.

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,18)

నారాయణపేట:తల్లుల ఆరోగ్యమే ఆరోగ్య వంతమైన తరానికి పునాది అని జిల్లా కలెక్టర్ ప్రియాంక పేర్కొన్నారు. శుక్రవారం ఉట్కూర్ మండలం నిడుగుర్తి గ్రామ రైతు వేదికలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక పాల్గొని గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యక్రమాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమన్నారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో కుటుంబంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు గర్భధారణ ప్రారంభం నుంచే తల్లి ఆరోగ్యం, పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే అందించే ముర్రుపాలు (కొలస్ట్రం) ఎంతో విలువైనవని, మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. ఆరు నెలల లోపు శిశువులకు తేనె, నీరు తదితర ఆహారాలను ఇవ్వకూడదని తెలిపారు.బాలింతలు సంప్రదాయ నమ్మకాల పేరుతో కొన్ని ఆహార పదార్థాలను తీసుకోకుండా ఉండటం సరికాదని, వైద్యుల సూచనల మేరకు సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువుకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందుతాయని తెలిపారు.మహిళలు తమ



ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. గర్భధారణ సమయంలో, ప్రసవం అనంతరం, బాలింతగా ఉన్న సమయంలో తగిన పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆరోగ్యం తదుపరి తరాల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రుల నడవడికను పిల్లలు అనుసరిస్తారని, అందువల్ల తల్లిదండ్రులు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించి పిల్లలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయకుండా చట్టపరమైన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ తెలిపారు. బాలికలు తగిన వయస్సు వచ్చే వరకు విద్యను కొనసాగిస్తూ ఆరోగ్యంగా ఎదిగేలా కుటుంబ సభ్యులు సహకరించాలని కోరారు. చిన్నారులకు అధిక ఉప్పు, నూనెతో తయారైన ప్యాకేజ్డ్ స్నాక్స్, జంక్‌ఫుడ్ అలవాటు చేయకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఇంట్లో లభించే పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలతో పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని కోరారు."మనం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు.

గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ

గర్భిణీల ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందేలా ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీల్లో రక్తహీనతను నిరంతరం పర్యవేక్షించాలని, హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్న వారిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి అవసరమైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార లోపం లేదా తక్కువ బరువుతో ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అందిస్తున్న అదనపు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ, వారు తీసుకుంటున్నదీ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మహిళలు, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో నిరుగుర్తి గ్రామం ఆదర్శంగా నిలిచేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక కోరారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన జరిపించారు.

ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, గ్రామ సర్పంచి రాములు, ఉప సర్పంచి సంతోష్ కుమార్,సీడీపీవో వెంకటేశ్వరమ్మ, సూపర్ వైజర్ అంజమ్మ, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---

## ఆధునిక వైద్య సేవలకు ఎంఎంసీయూ శ్రీకారం

### మల్టీస్పెషాలిటీ, అత్యవసర చికిత్సలతో ప్రజలకు మెరుగైన వైద్యం

### ప్రారంభోత్సవానికి హాజరైన డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 18. అక్షర కలం:

మహబూబ్‌నగర్ పట్టణంలోని షెట్టి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎంసీయూ మల్టీస్పెషాలిటీ, క్రిటికల్ కేర్



యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎ. సంజీవ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు

ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ వినోద్‌ను సంజీవ్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు ఆధునిక వైద్య సేవలు మరింత చేరువ చేయడంలో ఈ ఆసుపత్రి కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని సంజీవ్ ముదిరాజ్ పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సమయానుకూలంగా చికిత్స అందించి సేవా రంగంలో మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలను విస్తరించాలని సూచించారు.

---

# సురక్ష గణపతి సన్నిధిలో అన్నదానం

### భక్తులకు, పోలీసు సిబ్బందికి స్వయంగా భోజనం వడ్డించిన జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్, సెప్టెంబరు 18. అక్షర కలం:

మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సురక్ష గణపతి సన్నిధిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి స్వయంగా పాల్గొని భక్తులకు, పోలీసు సిబ్బందికి భోజన ప్రసాదాలను వడ్డించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంతో పోలీసు కార్యాలయ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

సేవాభావంతోనే సమాజంలో ఐక్యత

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని భక్తి, సేవాభావంతో నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సౌభ్రాతృత్వం, సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజలు, పోలీసు సిబ్బంది కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

ప్రజల సంక్షేమం.. శాంతిభద్రతలే లక్ష్యం

సురక్ష గణపతి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్పీ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా ప్రజల సంక్షేమం కోసం నిరంతరం సేవలందించే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. జిల్లాలో శాంతిభద్రతలు సక్రమంగా కొనసాగాలని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించాలని గణనాథుడిని ప్రార్థించారు.

పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొనడం

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్‌కుమార్, ఉప పోలీసు అధికారి వెంకటేశ్వర్లు, వర్టికల్ ఉప పోలీసు అధికారి బాలాజీ, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, ఆర్ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్‌కుమార్, ఆర్ఎస్ఐలు, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ప్యారసాని సురేష్‌తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట








# వైభవ్‌తో పోటీ బయటి ప్రపంచానికి మాత్రమే

అఫ్గానిస్తాన్‌తో జరిగిన రెండో టీ20 పోరులో 160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమ్ ఇండియా ఏ దశలోనూ ఒత్తిడికి లోనుకాకుండా, ఆడుతూ పాడుతూ టార్గెట్ చేజ్ చేసింది. ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ తొలి వికెట్‌కు 88 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించారు. కేవలం 22 బంతుల్లోనే 57 పరుగులు సాధించి సంజూ ఫామ్‌లోకి రావడంతో భారత్ 14.5 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో 15 ఏళ్ల వండర్‌కిడ్ వైభవ్ సూర్యవంశీతో పోటీ గురించి వస్తున్న ఊహాగానాలకు సంజూ తనదైన శైలిలో స్పందించాడు. ఫామ్ అనేది తాత్కాలికం, క్లాస్ ఎప్పటికీ శాశ్వతం అని మరోసారి నిరూపించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఓపెనింగ్ స్థానం కోసం నెలకొన్న తీవ్ర పోటీపై అడిగిన ప్రశ్నకు సంజూ దీటుగా ఆన్సరిచ్చాడు. ఓపెనింగ్ బెర్త్‌ల వివాదంపై సంజూ శాంసన్ స్పందిస్తూ, "బయటి ప్రపంచానికి మాత్రమే వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ నాకు పోటీదారులుగా కనిపిస్తారు. కానీ డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా ఒకే జట్టుగా దేశం కోసం ఆడుతున్నాం. మాకు జట్టు విజయం మాత్రమే ముఖ్యం, ఆ తర్వాతే వ్యక్తిగత ప్రదర్శనలు వస్తాయి. అతడికి అవకాశం ఇచ్చారు, నాకు ఎందుకు రాలేదు అని బాధపడుతూ నెగెటివ్ ఆలోచనలతో కూర్చోవడం మా జట్టు సంస్కృతిలో లేదు. అలాంటి మనస్తత్వాలు ఇక్కడ పనికిరావు" అని పేర్కొన్నాడు.

# కొచ్చి వేదికగా అక్టోబర్‌లో మెగా ఆక్షన్ నిర్వహణ..

### డబ్ల్యూపీఎల్ 2027 తేదీలు ఖరారు

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఐదో సీజన్ నిర్వహణకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. డబ్ల్యూపీఎల్ 2027 ఎడిషన్ మ్యాచ్‌లను 2027 జనవరి 14 నుంచి ఫిబ్రవరి 7 వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ కొత్త సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలాన్ని ఈ ఏడాది అక్టోబర్ 28న కేరళలోని కొచ్చి నగరంలో జరుపుతారు. అయితే ఈ టోర్నీ మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే వేదికల వివరాలను మాత్రం బీసీసీఐ ప్రస్తుతానికి వెల్లడించలేదు. మహిళల క్రికెట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద టీ20 లీగ్‌గా అవతరించిన డబ్ల్యూపీఎల్, సరికొత్త ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తోందని బోర్డు తన అధికారిక ప్రకటనలో తెలిపింది. ఇండియా అంతర్జాతీయ స్టార్లతో పాటు వర్ధమాన క్రీడాకారిణులు తమ సత్తా చాటేందుకు ఈ లీగ్ గొప్ప వేదికగా నిలిచింది.రాబోయే సీజన్ కోసం ఐదు ఫ్రాంచైజీలు తమ జట్లను సిద్ధం చేసుకోవడంపై కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న జట్ల నుంచి ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి బీసీసీఐ సెప్టెంబర్ 28ని ఆఖరి గడువుగా నిర్ణయించింది. ఈ గడువు లోగా ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంటుందని తెలుస్తోంది. రాబోయే సీజన్‌కు సరిపడే అత్యుత్తమ కాంబినేషన్‌లను ఎంపిక చేసుకోవడానికి జట్లకు ఇది మంచి అవకాశం. 2026 ఎడిషన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సంచలన ఆటతీరుతో రెండోసారి డబ్ల్యూపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన సారథ్యంలో బరిలోకి దిగిన ఆర్సీబీ, అద్భుత ప్రదర్శనతో టైటిల్ నిలబెట్టుకుంది. ఆ సీజన్ మ్యాచ్‌లను నవీ ముంబై, బరోడాలలో విజయవంతంగా నిర్వహించారు. ఇప్పుడు జరగబోయే ఐదో సీజన్‌లోనూ విజేతగా నిలిచి హ్యాట్రిక్ సాధించాలని ఆర్సీబీ బృందం కృతనిశ్చయంతో ఉంది. ఇందుకు తగిన కసరత్తు ముమ్మరం చేస్తోంది ఆ టీమ్ మేనేజ్మెంట్.2023లో ఆరంభమైన డబ్ల్యూపీఎల్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చెరో రెండుసార్లు ఛాంపియన్లుగా నిలిచాయి. కొచ్చిలో జరిగే వేలం తర్వాత ఐదు ఫ్రాంచైజీలు కొత్త వ్యూహాలతో బరిలోకి దిగనున్నాయని తెలుస్తోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA

# దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం

### ఈ నెల 22న రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రధానం

ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌ను సినీ రంగంలో అత్యున్నత ప్రతిష్టాత్మక పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. 2024 సంవత్సరానికి ఆయనకు ఈ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారతీయ సినిమాకు అనంత్ నాగ్ అందించిన సేవలు, విశిష్టమైన సినీ ప్రస్థానానికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించినట్లు కేంద్రం తెలిపింది. గుజరాత్‌లోని కేవడియాలో ఈ నెల 22న జరగనున్న 72వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రధానోత్సవంలో అనంత్ నాగ్‌కు... రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పురస్కారం అందజేయనున్నారు. కన్నడతో పాటు పలు భాషల్లో దాదాపు 300కు పైగా సినిమాల్లో నటించారు అనంత్ నాగ్. ఆయనకు అత్యున్నత పురస్కారం దక్కడం పట్ల కన్నడ ఇండస్ట్రీతో పాటు సినీ అభిమానులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.నటుడు అనంత్ నాగ్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారంతో సత్కరించబడిన ప్రఖ్యాత నటుడు అనంత్ నాగ్ గారికి అభినందనలు. గత కొన్ని దశాబ్దాలుగా, ఆయన సహజ నటన, అద్భుతమైన బహుముఖ ప్రజ్ఞ, అసాధారణమైన కళా నైపుణ్యం భారతీయ సినిమాపై, ముఖ్యంగా కన్నడ చిత్ర పరిశ్రమపై చెరగని ముద్ర వేశాయి. ఆయన పోషించిన ప్రతి పాత్రలోనూ సాటిలేని నటనను, జీవాన్ని నింపారు. ఒక గొప్ప కళాకారుడికి ఇది నిజంగా దక్కిన అర్హమైన గౌరవం.' అంటూ పోస్ట్ చేశారు. దాదాపు 5 దశాబ్దాల సినీ ప్రయాణంలో అనంత్ నాగ్... కన్నడతో పాటు తెలుగు, హిందీ, మరాఠీ, మలయాళ, ఇంగ్లీష్ భాషల్లో దాదాపు 300కు పైగా సినిమాల్లో నటించారు. తన నటనతో ఎంతో మంది ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు. థియేటర్ నటుడిగా కెరీర్ ప్రారంభించిన ఆయన... 1973లో కన్నడ మూవీ 'సంకల్ప'తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత మంథన్, కొండుర, కల్‌యుగ్ తదితర చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి.ఆర్కే నారాయణన్ కథల ఆధారంగా తెరకెక్కించిన ఫేమస్ టీవీ సీరియల్ 'మాల్గుడి డేస్'లో అనంత్ నాగ్ మిఠాయి వాలా పాత్రతో దేశవ్యాప్తంగా పాపులర్ అయ్యారు. అలాగే, రాజ కుమార, గాలిపట 2, కేజీఎఫ్, కన్నేశ్వర రామ వంటి మూవీస్ మరింత పేరు తీసుకొచ్చాయి. తెలుగులో భీష్మ, బాలు, అనుగ్రహం, శంఖారావం వంటి చిత్రాల్లో నటించారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలకు కేంద్ర ప్రభుత్వం 2025లో 'పద్మ భూషణ్'తో గౌరవించింది. ఇప్పుడు అత్యున్నత దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందించనుంది.

### ఓటీటీలోనూ సత్తా

# చాటుతోన్న విశ్వనాథ్ అండ్ సన్స్

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, మమితా బైజు జంటగా నటించిన సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ డ్రామా థియేటర్లలో భారీ విజయం సాధించింది. అనంతరం సెప్టెంబర్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీ థియేటర్ రన్‌లోనే కాదు.. ఓటీటీలోనూ తన సత్తా చాటుతోంది. ఈ క్రమంలో ముఖ్యంగా దళపతి విజయ్, ప్రభాస్ సినిమాల వ్యూస్‌ను అధిగమిస్తూ సూర్య మూవీ సరికొత్త రికార్డు సృష్టించింది. 'విశ్వనాథ్ అండ్ సన్స్' తొలి వారంలోనే రికార్డు స్థాయి వ్యూస్ సొంతం చేసుకుంది. నెట్‌ఫ్లిక్స్ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. ఈ సినిమా తొలి వారం (సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు)లోనే 5.5 మిలియన్ వ్యూస్ సాధించింది. మొత్తం 14.6 మిలియన్ వ్యూయింగ్ అవర్స్ నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా నెట్‌ఫ్లిక్స్ నాన్-ఇంగ్లిష్ మూవీస్ ట్రెండింగ్ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఈ రికార్డు బట్టి చూస్తే ఈ సినిమాకు ఇండియాలోనే కాకుండా విదేశీ మార్కెట్లలోనూ ప్రేక్షకుల ఆదరణ లభిస్తోంది. నెట్‌ఫ్లిక్స్‌లో ప్రస్తుతం ఈ సినిమా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులో ఉంది. 5.5 మిలియన్ వ్యూస్‌తో 'విశ్వనాథ్ అండ్ సన్స్'.. 2026లో థియేటర్ల తర్వాత ఓటీటీలోకి వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో టాప్ లో నిలిచింది. అంతకుముందు విజయ్ మూవీ బ్లాస్ 4.4 మిలియన్ వ్యూస్‌తో టాప్ ఉండగా.. సూర్య సినిమా ఆ రికార్డును బ్రేక్ చేసింది. కరా 3.8 మిలియన్, జననాయగన్ 3.6 మిలియన్, ప్రభాస్ 'రాజాసాబ్ 3.4 మిలియన్ వ్యూస్‌తో తదుపరి స్థానాల్లో నిలిచాయి. అంటే సూర్య సినిమా థియేటర్లలో సాధించిన విజయాన్ని ఓటీటీ రిలీజ్ తర్వాత కూడా కొనసాగించిందని చెప్పొచ్చు. ఇదే సమయంలో మరో రికార్డు నమోదైంది. నెట్‌ఫ్లిక్స్‌లో థియేట్రికల్ రిలీజ్ తర్వాత స్ట్రీమింగ్‌కు వచ్చిన సౌత్ ఇండియన్ సినిమాల ఆల్‌టైమ్ ఫస్ట్ వీక్ వ్యూయర్‌షిప్‌లో 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్ వ్యూస్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో అల్లు అర్జున్ పుష్ప 2 5.8 మిలియన్ వ్యూస్‌తో మొదటిస్థానంలో ఉండగా.. ఆ తర్వాత 'విశ్వనాథ్ అండ్ సన్స్' 5.5 మిలియన్‌తో నిలిచింది. ఇడ్లీ కాడాయి 5.2 మిలియన్, లక్కీ భాస్కర్ 5.1 మిలియన్, బాస్ట్ 4.4 మిలియన్ వ్యూస్‌తో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అంటే కేవలం 2026లోనే కాకుండా నెట్‌ఫ్లిక్స్‌లో సౌత్ సినిమాల డిజిటల్ వ్యూస్‌లో కూడా కూడా సూర్య మూవీ టాప్‌లో నిలిచిందన్నమాట. ఇక సూర్య మూవీకి అంతర్జాతీయంగా కూడా మంచి ఆదరణ లభిస్తోంది. 14 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ టాప్ 10లో ఈ సినిమా ట్రెండింగ్ లో ఉంది. బహ్రెయిన్, శ్రీలంక, భారత్, యూఏఈ వంటి దేశాల్లో టాప్ స్థానంలో నిలిచినట్టు నెట్ ఫిక్స్ తెలిపింది. ఇది సూర్య సినిమాకు ఉన్న మార్కెట్‌ను మరోసారి చూపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళం అనే రెండు ప్రధాన మార్కెట్లతో పాటు ఇతర భాషల్లోనూ విడుదల కావడంతో ఈ సినిమా ఈ రేంజ్‌లో గ్లోబల్ రీచ్ అందుకుందని చెప్పాలి.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# గాంధీజీ విద్యార్థులకు భరోసా టీం అవగాహన సదస్సు

--విద్యార్థులు సైబర్ మోసాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

--మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**అక్షరకలం,చండూరు**

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుంటూ, క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం చండూరులోని గాంధీజీ విద్యాసంస్థల్లో నల్లగొండ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలు, పిల్లల భద్రత కోసం భరోసా సెంటర్లు శ్రమిస్తున్నాయని, వేధింపులు ఎదురైతే ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. అనంతరం భరోసా కో–ఆర్డినేటర్, కౌన్సిలర్ జి. నళిని మాట్లాడుతూ... మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు వహిస్తూ, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయవద్దని సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో 100, 1098 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ జాని, పులిపాటి రాధిక, భరోసా మెడికల్ ఆఫీసర్ నిరోష, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# హక్కుల సాధనలో అక్షర యోధులు

## తొలి రోజు జర్నలిస్టు రిలే దీక్షలతో దద్దరిల్లిన నల్లగొండ కలెక్టరేట్

## పెద్ద ఎత్తున దీక్షలకు

## తరలివచ్చిన జర్నలిస్టులు

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో పాటు పలు పార్టీల నేతలు సంఘీభావం

## దీక్షలకు హాజరైన టీయూడబ్ల్యూజే( ఐజేయు)

## రాష్ట్ర నాయకులు

## నేడు కొనసాగనున్న రిలే దీక్షలు

## సంఘీభావం తెలిపిన నేతలకు కృతజ్ఞతలు తెలిపిన జి. కృష్ణారెడ్డి, పి.మహేందర్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





నల్లగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని టీయూడబ్ల్యూజే(ఐజేయు ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ప్రారంభమైన తొలి రోజు దీక్షలకు భారీ ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చారు. తొలిరోజు దీక్షలు కనీవిని ఎరగని రీతిలో విజయవంతం కావడం జరిగింది. ఈ దీక్షలకు ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియుద్దీన్, 36వ డివిజన్ కార్పొరేటర్ గంటల అనంతరెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి సలీం తో పాటు పలువురు నేతలు సంఘీభావం తెలిపారు. అదేవిధంగా నిడమనూరు, నార్కెట్పల్లి , మాడుగుల పల్లి, కనగల్ మండలాల నుంచి యూనియన్ నేతలు వచ్చి సంఘీభావం తెలిపారు. యూనియన్ రాష్ట్ర నాయకులు పి.ప్రభాకర్ రెడ్డి, యూసఫ్ బాబు దీక్షలకు హాజరై సంఘీభావం తెలిపారు.కాగా నేడు ఉదయం 10 గంటలకు దీక్షలు ప్రారంభమవుతాయని, రెండో రోజు కూడా పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలి రావాలని టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. రెండవ రోజు కూడా ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలతో పాటు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. తొలి రోజు దీక్షలను విజయవంతం చేసిన ప్రతి జర్నలిస్టుకు యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రికి చెప్పారంతే..

-- మర్నాటికే పనిచేసింది 'ప్రజా పాలన' !

--నల్గొండ ప్రభుత్వ బాలికల కళాశాల సైన్స్ ల్యాబ్‌కు మరమ్మతులు



**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని సైన్స్ ల్యాబ్ కు అవసరమైన మరమ్మతులు చేపడతామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. తమ కళాశాలలోని సైన్స్ ల్యాబ్ పాతబడిపోయిందని, పెచ్చులు ఊడిపోతున్నాయని, అందువలన కొత్త ల్యాబ్ మంజూరు చేయాలని కళాశాల విద్యార్థినిలు గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయమై మంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సందర్శించారు. కళాశాలలోని సైన్స్ ల్యాబ్ ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల కోరిక మేరకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం సైన్సు ల్యాబ్ కు మరమ్మతులు చేపడుతామని చెప్పారు. ఇందుకు అవసరమైన అంచనాలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, కళాశాల ప్రిన్సిపల్ పద్మ, తదితరులు ఉన్నారు.

# 27న మెగా ఉద్యోగ మేళా

--పోస్టర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథ కుమార్

**అక్షరకలం, చౌటుప్పల్**





యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తంగడపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న మెగా ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి,సీఐ మన్మథ కుమార్ ఆవిష్కరించారు.సెప్టెంబర్ 27న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగ మేళా జరగనుంది.ఇందులో 50కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొని 3,000కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.కంపెనీలు,తయారీ రంగం,బీపీఓ,సమాచార సాంకేతికత, సాఫ్ట్‌వేర్,ఆరోగ్య సంరక్షణ,బ్యాంకింగ్, రిటైల్, అమ్మకాలు,మార్కెటింగ్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.మునుగోడు నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రిక విలేకరి సంగీశెట్టి ధనుంజయ్,సింగం కృష్ణ,దోర్నాల గజేందర్,సిలివేరు విజయ్,చామల చింటూ, సిలివేరు ప్రభాస్, గంజి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల నిరీక్షణకు తెరదించే బాధ్యత మంత్రి కోమటిరెడ్డిదే

## శాసనమండలిలోనూ, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికీ జర్నలిస్టుల సమస్యలు

## ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

## మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వెనుకాడం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి హెచ్చరిక

## కలెక్టరేట్ ఎదుట టియుడబ్ల్యూ జే ( ఐజేయు ) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

## జర్నలిస్టుల కోసం మంత్రి కార్యాలయం ముట్టడిస్తా నాగం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





నల్లగొండలో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వకుండా సంవత్సరాల తరబడినిర్లక్ష్యం చేస్తున్నందుకు నిరసన గా జర్నలిస్టుల పక్షాన పోరాటం నిర్వహిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. జర్నలిస్టుల తొలిరోజు దీక్షలకు మద్దతు పలికిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులో తరపున మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వంతోపాటు ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ దీక్షలకు 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగిశ్రవణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి. సలీం, న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, నల్లగొండ పార్లమెంటు టిడిపి కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు తేలు అన్న రవి, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజీయుద్దీన్, బిజెపి నాయకులు పాలకూరి రవి సంఘీ భావం తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు పి. ప్రభాకర్రెడ్డి, యూసుఫ్ బాబు, వెంకటయ్య, యూనియన్ జిల్లా ప్రదానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, నాయకులు జక్కల పరమేష్, దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, ఎస్కే సలీం, జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, చల్లా సాం బశివారెడ్డి, జనార్ధన్రెడ్డి, ఆర్. అంజయ్య గౌడ్, మదనాచారి, పిట్టల రామకృష్ణ, కత్తుల యాదగిరి, వంగాల శ్రీనివాస్ రెడ్డి , చింత యాదగిరి, సయ్యద్, తెలగమల్ల దశరథ, రమేష్ కం చనపల్లి చంద్రశేఖర్, చెనగోని గిరిప్రసాద్. మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, వినోద్, మధు, సైదాచారి, లింగయ్య, సుధాకర్, స్రవంతి, వెంకన్న, గుండాల యాదగిరి, ఈశ్వర్, ప్రవీణ్, సూరారపు రాంప్రసాద్, ఉపేందర్, ముచ్చర్ల విజయ్, యుచ్చర్ల శ్రీను, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, స్వామి, సోమ చంద్రశేఖర్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.



# కిడ్నీ బాధితుడికి అండగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**అక్షర కలం, చౌటుప్పల్**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓం ప్రకాష్ కి వైద్య చికిత్స నిమిత్తం రూ.1 లక్ష విలువైన ఎల్ఓసీ సహాయం అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో చికిత్సకు ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబానికి ఈ సహాయం ఎంతో ఊరటనిచ్చింది.అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అండగా నిలిచి, వైద్య ఖర్చుల కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,గూగులోతు శంకర్ నాయక్,తదితరులు,పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# రైతన్నకు కష్టం రావొద్దు

## సమిష్టి కృషితో ఖరీఫ్ ధాన్యం సేకరణను విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## ప్రభుత్వ సంస్థల ద్వారానే కొనుగోళ్లు, రవాణా, గోదాముల నిర్వహణ

## ధాన్యం లారీలకు జీపీఎస్ ట్రాకింగ్ -- నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు

## అక్టోబర్ 1 నాటికి కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

## రైతులకు ఇబ్బంది లేకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందడుగు





**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

సమిష్టి కృషితో ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయాదిత్య భవన్ లో 2026-27 ఖరీఫ్ ధాన్యం సేకరణ అమలు శాఖల అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. గత రబీ, ఖరీఫ్ సీజన్లలో నల్గొండ జిల్లాలో అందరి సమిష్టి కృషితో విజయవంతంగా ధాన్యం సేకరణను పూర్తి చేయడం జరిగిందని, అలాగే 2026- 27 ఖరీఫ్ ధాన్యం సేకరణను కూడా విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. గతంలో తలెత్తిన సమస్యలను అధిగమిస్తూ రైతులను ఇబ్బందులు పెట్టే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ధాన్యం సేకరణను పూర్తి చేయాలన్నారు. ఖరీఫ్ ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ ఖరీఫ్ ధాన్యం సేకరణ గత ధాన్యం సేకరణకు భిన్నంగా ఉంటుందని ,ముఖ్యంగా ఈ ఖరీఫ్ లో ధాన్యం సేకరణ పూర్తిగా ప్రభుత్వ సంస్థల ద్వారా మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలుతోపాటు, ధాన్యాన్ని నిలువ ఉంచే గోదాముల నిర్వహణ ,హమాలీల నియామకం, ధాన్యం తరలించేందుకు రవాణా సౌకర్యాలు అన్ని ప్రభుత్వ శాఖలే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విడత కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన దాన్యం రవాణా చేసే లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే ఓపియంఎస్ ఆన్లైన్ లో అనుసంధానించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. అందువల్ల కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే గుర్తించిన గోడౌన్ల కు ధాన్యాన్ని పంపించాలని, హమాలీల ను కూడా ఆయా గోదాములవారీగా ముందే నియమించుకోవాలని, లారీ ట్రాన్స్పోర్టర్లు వారు ఏర్పాటు చేసే లారీల జాబితాను ముందే సమర్పించాలని, ఎట్టి పరిస్థితులలో లారీలు మార్చేందుకు అవకాశం లేదని, ఎక్కడైనా ట్రాన్స్ పోర్టర్లు ,డ్రైవర్లు లారీల సమస్యలను సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే లారీ ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సీజన్లో ధాన్యంలో నాణ్యత తేడా ఉంటుందని, అలాగే తేమశాతం రబీలో ఉన్నట్లుగానే వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల 17 శాతానికి తేమ మించకుండా ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు చేసి గోదాములకు పంపించాలని, ఆ విధంగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సంవత్సరం సన్నధాన్యంతోపాటు, రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కూడా కొనుగోలుకు వచ్చే అవకాశం ఉందని, కోర్సు వెరైటీ ధాన్యం కొనుగోలును అధికారులు ఛాలెంజ్ గా తీసుకొని పనిచేయాలని, ఇందుకు తగ్గట్టుగా ప్రణాళిక, నిర్వహణ కేంద్రాలు ,హమాలి, ఓపిఎంఎస్ అన్ని ముందే చూసుకోవాలన్నారు.కొనుగోలు కేంద్రాలను ఎలా నిర్వహించాలన్న విషయం కూడా క్షేత్రస్థాయిలో కేంద్రం నిర్వాహకులతో సమావేశమై ఆలోచించాలని చెప్పారు.మార్కెటింగ్ గోదాములతోపాటు పిఎసిఎస్ గోదాములను కూడా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం సేకరణ విజయవంతంగా నిర్వహించడంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఒకరికొరకు సమన్వయంతో సహకరించుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎదురయ్యే సమస్యలను ముందే గుర్తించి వాటిని పరిష్కరించే అంశంపై ఆలోచించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గత సీజన్లో తాలు, ట్రాన్స్పోర్ట్, హమాలి తదితర సమస్యలు ఎదురయ్యాయని, ఈ సీజన్లో అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని, గత సీజన్లో ఏడు లక్షల 76000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఈ విడత గన్ని బ్యాగుల సంఖ్యను ముందే సరి చూసుకోవడం చాలా ముఖ్యమని, అలాగే లారీలకు కూడా జిపిఎస్ ఏర్పాటు చేస్తున్నందున ముందే లారీల జాబితాలను తయారు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 30లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలను కల్పించి అక్టోబర్ 1న జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఈమెరకు మార్కెటింగ్ శాఖ ద్వారా ఆయా కొనుగోలు కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని పంపించడమే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించాలని చెప్పారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 5 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ,ఈ సంవత్సరం 4 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రావచ్చని అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతు రామ్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎదురయ్యే సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసిఓ మమత, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, తదితరులు ధాన్యం సేకరణ పై శిక్షణ ఇచ్చారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, వ్యవసాయ అధికారులు, డిపిఎంలు, ఏపీఎంలు, పిఎసిఎస్ సీఈవోలు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ లు, రైతు ఉత్పాదక సంస్థల ప్రతినిధులు, ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బాలింతలు, గర్భిణీ స్త్రీలు నాణ్యత మైన ఆహారాన్ని తీసుకోవాలి... సర్పంచ్ ప్రేమ్ ప్రసాద్

**తిరుమలగిరి సెప్టెంబర్ 18 (అక్షర కలం)**

తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం కొక్య నాయక్ తండా గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ



సర్పంచ్ గుగులోతు ప్రేమ్ ప్రసాద్ మాట్లాడుతూ... గర్భవతులు ,బాలింతలకు రక్తహీనత రాకుండా ఆకుకూరలు, పప్పులు చిరుధాన్యాలు తీసుకోవాలనీ అంగన్వాడి సెంటర్ లోనే గర్భవతులు బాలింతలు భోజనం చేయాలి అని అన్నారు. ఈ సందర్భంగా ×జణూ సూపర్వైజర్ ఎం.డి. కైరున్నిసా మాట్లాడుతూ... ముగ్రుపాల ప్రాముఖ్యత గురించి మరియు వెయ్యి రోజుల ప్రాముఖ్యత అనగా గర్భిణిగా ఉన్న 270 రోజులు. బిడ్డ పుట్టినంక రెండు సంవత్సరాలు అంటే 730 రోజులు మొత్తం వెయ్యి రోజుల గురించి ,పాటించవలసిన జాగ్రత్తల గురించి వివరించినారు. ాచీవీ యశోద మాట్లాడుతూ... గవర్నమెంట్ హాస్పిటల్ లోనే డెలివరీ చేయించుకోవాలని చెప్పారు .స్కూల్ టీచరు యాదగిరి మట్లాడుతూ... ప్రతిరోజు ఆహారంలో ప్రోటీన్స్, విటమిన్స్ ,మినరల్స్ ఉండే ఆహారం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగ లక్ష్మి,వార్డ్ మెంబర్స్ వెంకన్న,రాజు, అంగన్వాడి టీచర్స్ రజిత,విజయలక్ష్మి, ఆశ సావిత్రి ,గర్భవతులు, బాలింతలు, గ్రామ పెద్దలు ,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తర్వాత నల్లగొండే మార్క్

## అంతర్జాతీయ ప్రమాణాలతో మోడరన్ ఆర్టీసీ బస్ స్టేషన్ !

## -మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష

## త్వరలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో నగర సమగ్ర అభివృద్ధి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్గొండ నగరాని హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో అంతర్జాతీయ ప్రమాణాలతో మోడరన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిన నల్లగొండలో, త్వరలోనే అత్యంత ఆధునిక సదుపాయాలతో కూడిన 'మోడరన్ ఆర్టీసీ బస్ స్టేషన్' అందుబాటులోకి రానుంది. అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ వివరాలను వెల్లడించారు.

**సకల సౌకర్యాలు...**

ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా విశాలమైన ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, సరిపడా ప్లాట్‌ఫారాలు, మోడరన్ వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ మరియు స్వచ్ఛమైన మరుగుదొడ్ల నిర్మాణం. షాపింగ్ అండ్ మల్టీప్లెక్స్ గ్రౌండ్... మొదటి అంతస్తుల్లో వ్యాపార సముదాయాలు (షాపింగ్ మాల్స్), రెండవ అంతస్తులో ప్రజలకు వినోదాన్ని పంచేందుకు అత్యాధునిక మల్టీప్లెక్స్ థియేటర్లు. హరిత విద్యుత్ (సోలార్).. ఆర్టీసీపై విద్యుత్ భారం తగ్గించేలా బస్ స్టేషన్ పైకప్పుపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు. ఆదాయ వృద్ధి.. ఈ మోడరన్ కాంప్లెక్స్ ద్వారా షాపుల అద్దెల రూపంలో ఆర్టీసీకి నెలకు దాదాపు రూ. 85 లక్షల మేర అదనపు ఆదాయం సమకూరే అవకాశం.

**దసరా ముందే శంకుస్థాపన..**

రాబోయే దసరా పండుగకు రెండు రోజుల ముందే ఈ మోడరన్ బస్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్టీసీ ఎండీ, అధికారులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. నిర్మాణ సమయంలో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. ?ఈ సమావేశంలో ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి, ఆర్టీసీ ఉన్నతాధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా నల్లగొండ రూపురేఖలను మార్చేసే ఈ ప్రాజెక్ట్‌పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ వార్షిక తనిఖీ..!

-- కేసుల త్వరిత పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం





**అక్షరకలం, చండూరు**

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ చండూరు పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహించి, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సీసీటీవీల పనితీరుతో పాటు ప్రజలకు అందుతున్న పోలీసు సేవలను క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన దర్యాప్తుతో పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, నేరాల సమర్థవంతమైన నివారణకు రౌడీషీటర్లు, పాత నేరస్థులు, అనుమానితులపై కఠిన నిఘా ఉంచుతూ పెట్రోలింగ్‌ను తీవ్రతరం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను కఠినంగా అరికట్టడంతో పాటు సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని నొక్కి చెప్పారు. అనంతరం సిబ్బంది సంక్షేమాన్ని అడిగి తెలుసుకున్న ఎస్పీ, చండూరు పరిధిలో శాంతిభద్రతలు, ప్రజాభద్రతను పరిరక్షించడానికి అందరూ అంకితభావం, పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## యాదాద్రి కలెక్టరేట్‌కు తాళం.!

**ఆలస్యంగా వచ్చే సిబ్బందిపై ఇన్‌ఛార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు ఆగ్రహం**

ఉదయం 10:30 గంటలకు విధులకు హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసిన ఇంచార్జి కలెక్టర్ -

-సమయపాలన పాటించకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక



**అక్షరకలం యాదాద్రిభువనగిరి**

సమయపాలన పాటించకుండా ఇష్టారీతిన విధులకు హాజరవుతున్న అధికారులు, సిబ్బంది తీరుపై యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందికి షాక్ ఇస్తూ ఉదయం 10:45 గంటలకల్లా కలెక్టరేట్ ప్రధాన గేటుకు తాళం వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్‌లో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 10:30 గంటలకు కచ్చితంగా విధులకు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. "ఉదయం 8 గంటలకే రావాలని ఎవరూ చెప్పడం లేదు.. కానీ నిర్ణీత సమయానికి కార్యాలయానికి రాకపోవడం ఏంటి?" అని మండిపడ్డారు. ప్రస్తుతం లొకేషన్ ఆధారిత హాజరు విధానం అమలులో ఉన్నప్పటికీ సిబ్బందిలో మార్పు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు సమయానికి కార్యాలయాలకు రావడం లేదంటూ ప్రజల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నాయని, ఆ ఆధారంగానే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. "మనం ఇక్కడ ఉన్నది ప్రజలకు సేవ చేయడానికే.. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని హితవు పలికారు. ఇకపై నిర్ణీత సమయానికి విధులకు హాజరు కాకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని, శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ హెచ్చరించారు.

## వినాయకుని పూజలో పాల్గొన్న; మాజీ ఎంపీపీ గుండా గానికవిత రాములు గౌడ్

**తుంగతుర్తి సెప్టెంబర్ 18 (అక్షర కలం)**

తుంగతుర్తి మండల కేంద్రంలోని శారద నగర్ లో ఏర్పాటు చేసిన సాయి గణేష్ మందిరంలో కొలువైన విఘ్నేశ్వర స్వామికి శుక్రవారం మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ దంపతులు ఇల్లెందుల వెంకన్న దంపతులు పూజలో కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ విగ్నేశ్వరి నీ ఆశీస్సులతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ముత్తయిద మహిళలందరికీ ఆమె స్వయాన గాజులు తొడిగారు. మహిళలు స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీటీసీ గుండ గాని దుర్గయ్య,



ఏల్లబోయిన బిక్షం ,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగానీ రమేష్, వెంకన్న, వెంకటేష్, నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# జ్ఞాన్ భారత్ మిషన్ జాతీయ మాన్యుస్క్రిప్ట్ ప్రాజెక్ట్....

**- గ్యాన్ భారతం మిషన్ కింద జిల్లాలోని ప్రాచీన హస్తప్రతులు, తాటిఆకులు, చారిత్రక పత్రాల సేకరణ మరియు డిజిటలైజేషన్ లో భాగంగా జిల్లాలో హస్తప్రతుల గుర్తింపు, సర్వే -- కలెక్టర్ పిలుపు....**

**- అదనపు కలెక్టర్ వారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు ద్వారా పటిష్ట చర్యలు....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

మెదక్, సెప్టెంబర్ 18(అక్షర కలం)



భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జ్ఞాన్ భారత్ మిషన్ (గ్యాన్ భారతం మిషన్ ) లో భాగంగా మన జిల్లాలో ఉన్న ప్రాచీన హస్తప్రతులు, తాటిఆకు గ్రంథాలు, పురాతన పత్రాలను గుర్తించి, సంరక్షించేందుకు భారీ సర్వే ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ నగేష్ గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు ద్వారా ఈ సర్వేపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మన దేశ అమూల్యమైన సాంస్కృతిక, చారిత్రక మరియు విజ్ఞాన సంపదను కాపాడుకుని, వాటిని భావితరాలకు అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అని పేర్కొన్నారు.ఈ మిషన్ కింద జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించి, లభ్యమయ్యే హస్తప్రతులను అత్యాధునిక సాంకేతికతతో డిజిటలైజేషన్ చేసి నేషనల్ డిజిటల్ రిపాజిటరీ ( ఎన్ డి ఆర్ ) లో భద్రపరుస్తారు. అని చెప్పారు. జిల్లాలోని వివిధ దేవాలయాలు, మఠాలు, విద్యాసంస్థలు, లైబ్రరీలు, మ్యూజియంలు, పరిశోధకులు మరియు ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉన్న 75 సంవత్సరాలకు పైబడిన పురాతన హస్తప్రతుల వివరాలను అందించవచ్చు. అన్నారు. ఈ సర్వే పూర్తిగా స్వచ్ఛందమైనది. వివరిస్తూ వివరాలు సేకరించినంత మాత్రాన హస్తప్రతుల యాజమాన్య హక్కులు మారవు. అని అన్నారు. ఒరిజినల్ ప్రతులు సదరు యజమానుల వద్దే ఉంటాయి. కేవలం వాటిని శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరిచి (కన్సర్వేషన్ ), డిజిటల్ కాపీలను మాత్రమే తీసుకుంటారు. అని వివరించారు.హస్తప్రతులు కలిగిన వారు నేరుగా జ్ఞాన్ భారత్ మిషన్ అధికారిక పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేయవచ్చు. లేదా జిల్లా నోడల్ అధికారిని సంప్రదించవచ్చు. అని అన్నారు. ఆయుర్వేదం, జ్యోతిష్యం, గణితం, సైన్స్, తత్వశాస్త్రం, పురాణాలు, స్థానిక చరిత్రలు వంటి ఏ అంశానికి సంబంధించినవైనా, ఏ లిపి (స్క్రిప్ట్) లో ఉన్నా ఈ సర్వే ద్వారా నమోదు చేయబడును అని చెప్పారు. జిల్లాలోని ప్రజలు, పండితులు, స్వచ్ఛంద సంస్థలు ఈ మహత్తర కార్యంలో భాగస్వాములు కావాలని, తమ వద్ద ఉన్న లేదా తమకు తెలిసిన ప్రాచీన పత్రాల సమాచారాన్ని అందించి ఈ జాతీయ మిషన్‌ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నోడల్ అధికారిని యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ –8309507937 నెంబర్కు సంప్రదించవచ్చు. అని కలెక్టర్ వివరించారు.

## బాలికను వెంటబడిన నిందితుడికి రెండేళ్ల జైలు....

**- రూ.20 వేల జరిమానా..... - పటిష్ఠ సాక్ష్యాధారాలతో శిక్ష....**

**- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.....**

మెదక్, సెప్టెంబర్ 18(అక్షర కలం)




బాలికను వెంటాడుతూ, బెదిరింపులకు పాల్పడిన పోక్సో కేసులో నిందితుడికి ప్రత్యేక పోక్సో కోర్టు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.మెదక్ పట్టణానికి చెందిన రాహుల్ 17 ఏళ్ల బాలికను వెంటాడుతూ, తనతో మాట్లాడకపోతే చనిపోతానంటూ బెదిరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. బాలికతో దిగిన ఫొటోను వాట్సాప్ స్టేటస్, డీపీగా పెట్టుకుని 'నా భార్య' అని రాసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. నిందితుడి వేధింపుల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక తనకు హాని చేసుకునే ప్రయత్నానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనపై అప్పటి మెదక్ టౌన్ సీఐ మధు 2022 అక్టోబర్‌లో కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు నిర్వహించారు. కీలక సాక్ష్యాధారాలను సేకరించి, అనంతరం ఎస్ఐ మల్లారెడ్డి పూర్తి సాక్ష్యాధారాలతో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య బలమైన వాదనలు వినిపించారు. పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బాలికలను వేధించడం, వెంటాడడం, బెదిరించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధితులు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కేసులో లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ రమయ్య, లీగల్ అడ్వైజర్ శ్వేత సహకరించారని ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తు, విచారణలో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు.....

కొల్చారం, సెప్టెంబర్ 18(అక్షరకలం)



కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామం లోని హనుమాన్ మందిర్ లో శివగణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరునికి శుక్రవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దంపతులు దొడ్ల ఆంజనేయులు అపర్ణ లు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సంవృద్ధి గా వర్షాలు కురిసి పాడిపంటలు పండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు టేక్మాల్ మల్లప్ప పార్వతి, పత్తిగారి శివకుమార్ శారదా, టేక్మాల్ సిద్దప్ప స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అమర ప్రసాద్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు వినతిపత్రం

అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్17:

ఈరోజు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగింది.నిరసన కార్యక్రమాలు భాగంగా విద్యా విద్యాసంస్థల బంధు అనంతరం ఆమరా ప్రసాద్ చిత్రపటం దగ్ధం చేయడం జరిగింది.అనంతరం తహసిల్దార్ కి అమర ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయాలని పిఎస్ లో కేసు పెట్టడం జరిగింది. ఆవారా ప్రసాద్ ని వెంటనే అరెస్టు చేయాలని అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడు ముద్రించిన పుస్తకాలను ప్రభుత్వ వెంటనే స్వాధీనం చేసుకోవాలని అమర ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దేశంలో అనాదిగా తాడుతో పీడిత వర్గాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని లేదంటే రాబోయే కాలంలో దళిత బహుజనుల ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి



నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, నంగునూరు గ్రామ సర్పంచ్ సానాదుల బాల పోచయ్య,గణపురం సర్పంచ్ సాయిలు,దేవులపల్లి బాలరాజు, దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి రాజేందర్,దేవులపల్లి నర్సిరావు,బడే రాజయ్య,దాసరి రమేష్,దేవులపల్లి ఐలయ్య, పాపి గారి నరేష్, జల మహేందర్,దేవులపల్లి బిక్షపతి, సూపర్ నరసింహులు, దేవులపల్లి శంకర్,సుంచు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం హనుమాన్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం....

**- ముఖ్య అతిథి హాజరైన తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మొహీనుద్దీన్....**

కొల్చారం, సెప్టెంబర్ 18(అక్షర కలం)

మండల కేంద్రమైన కొల్చారం బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, స్థానిక భక్తులతో పాటు తహసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మొయినుద్దీన్, విద్యుత్



కార్యాలయ సిబ్బందితోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయ ఉద్యోగులు వచ్చి గణనాథుని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. అనంతరం కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మొహీనుద్దీన్ లకు హనుమాన్ వినాయక కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, సంగమేశ్వర్ మాట్లాడుతూ గణనాథుని కృప కటాక్షం ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, ప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న వర్షాభావ పరిస్థితులను అధిగమించి పచ్చని పంటలతో గ్రామాలు వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, పాంద్ర వెంకటేశం, తిమ్మనగారి ఆంజనేయులు, పట్లూరి నరసింహులు, మనోహర్, అఖిల్, రితిన్, సత్యనారాయణ, తెనుగు శేఖర్, రామా గౌడ్, శేఖర్, సారా రామకృష్ణ, శ్రీధర్, నరసింహులు, వడ్ల శివ, సుదర్శన్, దుర్గాప్రసాద్ గౌడ్, అనిల్, శ్రీధర్, చిన్న రాములు, చెన్నయ్య, ఆనంద్, పాంద్ర శ్రీనివాస్, శ్రీశైలం, నాగరాజ్, శేఖర్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాజు, వంశీ, సంపత్, శివ, లంబాడి శ్రీనివాస్, ప్రవీణ్, రామ్, కుమ్మరి నాగరాజ్, సంజీవులు, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొని గణనాథుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వెలికట్ట గ్రామ శివారులోని 271 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీల బృందం పరిశీలన

అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్18:

కొండపాక మండలంలోని వెలికట్ట గ్రామ శివారులోని 271 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్సీల బృందం శుక్రవారం పరిశీలించింది. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే హరీశ్‌రావు మామ సంబంధించినదిగా పేర్కొంటున్న ఈ భూమిపై ఇటీవల వివాదం నెలకొన్న నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు అక్కడికి వెళ్లి భూమికి సంబంధించిన వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌నేతలుమాట్లాడుతూ131 సర్వే నంబర్‌లోని భూమికి సంబంధించిన ఎన్‌వోసీని 271 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమికి వర్తింపజేసినట్లు ఆరోపించారు. ఎన్‌వోసీ విషయంలో భిన్న ప్రాంతాల్లో వేర్వేరు పత్రాలుచూపిస్తున్నారని



పేర్కొన్నారు.ఎన్‌వోసీ జారీ చేసే అధికారం ఎవరికి ఉందనే అంశంపై కూడా స్పష్టత రావాల్సి ఉందన్నారు.271 సర్వే నంబర్‌లోని భూమి ప్రభుత్వ భూమిగా ఉందని కాంగ్రెస్ నేతలుపేర్కొన్నారు.గతంలోస్వాతంత్ర్యసమరయోధులు లేదా లబ్ధిదారులకు కేటాయించిన భూమికి సంబంధించిన అంశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల పేర్లపై ఎలా నమోదైందనే విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.భూమికి సంబంధించిన పట్టాలు, ఎన్‌వోసీలు,రెవెన్యూ రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, కొండపాక తహసీల్దార్ స్థాయిలో విచారణ చేపట్టి ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీలుచామలకిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి, బలరామ్ నాయక్, సురేష్ షెట్కర్, కడియం కావ్య, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరు వెంకట్, డీసీసీ చైర్మన్ ఆంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హమర ప్రసాద్ దిష్టిబొమ్మ తగలబెట్టిన రాజగోపాల్ పేట గ్రామ యువత

అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్18:

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో గ్రామ యువత ప్రపంచ మేధావి అయినటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అలాగే అంబేద్కర్ పై కల్పిత నాయకుడనే బుక్కును రిలీజ్ చేస్తా అని ప్రకటించిన హమర ప్రసాద్ దిష్టిబొమ్మను రాజగోపాల్ పేట రోడ్డుపై తగలబెట్టి ఆ పుస్తకాన్ని నిషేధించాలని ధర్నా నిర్వహించడం జరిగింది . అలాగే హమారా ప్రసాద్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముక్క అనిల్, కాటం వంశీ,తత్తరి రాజు, ముంద్రాతి లింగం,తలారి రాజు, ముంద్రాతి పవన్, ఎలా సాయిబాబ, కాటంరాజు, బాలరాజు,మోజెస్ ప్రవీణ్,శేఖర్, రమేష్, బాబు, బిక్షపతి, పేర్కరాజు,ప్రదీప్ కిరణ్, యాదగిరి,కనకయ్య, యాదగిరి, నరసయ్య,కిష్టయ్య, పెర్మయ్య గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా కట్ట ఎల్లయ్య నియామకం

అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్18:

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సిద్దిపేట జిల్లా నూతన కార్యదర్శిగా నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన కట్ట ఎల్లయ్య నియమితులయ్యారు.కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు చుంచు రమేష్ సూచనతో జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు ఈ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నియామక ఉత్తర్వులు అందుకున్న కట్ట ఎల్లయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, కమిటీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

# ప్రజల ఆరోగ్యాలను హరిస్తున్న టింబర్ డిపోలను నగరం వెలుపలికి తరలించాలి

## సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ డిమాండ్

### కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి ఫిర్యాదు చేసిన సిపిఐ ( ఎం ), ప్రతినిధి బృందం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

?ఖమ్మం శ్రీనివాసనగర్ ప్రాంతంలో నివాస గృహాల మధ్య కొనసాగుతున్న టింబర్ డిపోలు, కట్టెల మండెలను తక్షణమే నగరం వెలుపలికి తరలించాలని సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాస ప్రాంతాలలో వీటి కార్యకలాపాల వల్ల స్థానిక ప్రజలు, విద్యార్థులు, భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీవ్రమైన సమస్యపై సీపీఐ(ఎం) ఖమ్మం బృందం శుక్రవారం కొత్తగూడెంలోని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కలిసి ఫిర్యాదు పత్రాన్ని అందజేసింది. అధికారులు, ప్రభుత్వం ప్రజల పట్ల సానుభూతితో వ్యవహరించి వెంటనే ఈ టింబర్ డిపోలను ఊరి బయటకు తరలించాలని, సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించకపోతే స్థానిక ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని విక్రమ్ హెచ్చరించారు. శ్రీనివాసనగర్ ప్రాంతంలో అనేక టింబర్ డిపోలు, కలప నిల్వలు నివాస గృహాల మధ్యనే ఉండటం వల్ల తీవ్ర వాయు, శబ్ద కాలుష్యాలు ఏర్పడుతున్నాయని తెలిపారు. కలపను



కోయడం, లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా సమయంలో గాలిలో చెలరేగే కలప దుమ్ము, ధూళి కణాలు ఇళ్లలోకి, రోడ్లపైకి చేరుతున్నాయని వివరించారు. దీనివల్ల వాయు నాణ్యత పూర్తిగా దెబ్బతిని, స్థానికులు అనేక రకాల శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలప కోత యంత్రాల వల్ల నిరంతర శబ్ద కాలుష్యం కలగడమే కాకుండా, రోడ్లపై దుమ్ము పేరుకుపోతోందని చెప్పారు. అంతేకాకుండా కలప వ్యర్థాలు, రంపపు పొట్టు వంటి పదార్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో ఇలాంటి పరిశ్రమలు ఉండటం వల్ల ప్రజలు అనారోగ్యం పాలై, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.

?ఈ ప్రాంతంలో మాన్‌ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్, రాజేంద్రనగర్ హైస్కూల్, గీతాంజలి స్కూల్, ఎస్ వి ఎం స్కూల్, వివాన్ స్కూల్ వంటి అనేక విద్యాసంస్థలు ఉన్నాయని, అందులో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు ఈ డిపోల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని విక్రమ్ సూచించారు. అలాగే టింబర్ డిపోల పక్కనే ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయానికి ఏడాది పొడవునా వచ్చే వేలాది మంది భక్తులకు కూడా ఇది పెద్ద సమస్యగా మారిందన్నారు. ప్రభుత్వం స్పందించి టింబర్ డిపోల నిర్మాణం కోసం నగరం వెలుపల ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని, కొత్త ప్రాంతంలో ఆ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలరాజు, సీపీఐ(ఎం) త్రీ టౌన్ మండల కార్యదర్శి భుక్యా శ్రీనివాసరావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు బండారు యాకయ్య, బండారు వీరబాబు, యర్రా మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధా సొంత స్వలాభమా.

## ఎమ్మెల్యే తెల్లం వైఖరిపై భగ్గుమన్న బీఆర్ఎస్ నాయకులు.

**అక్షర కలం / భద్రాచలం**

దుమ్ముగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకే అధికార పార్టీలోకి వెళ్తున్నా. నిధుల వరదతో ఏజెన్సీ రూపురేఖలు మారుస్తా.అంటూ గులాబీ గూడు వదిలి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమాటలునీటిమూటలుగానే మిగిలాయి. పార్టీ మారినా నియోజకవర్గ రాత మారకపోగా, ఎమ్మెల్యే సొంత సామ్రాజ్య విస్తరణ, వ్యక్తిగత ఆర్థిక ఉన్నతే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారంటూ ఏజెన్సీ ప్రజానీకం,ప్రతిపక్షాలుభగ్గుమంటున్నాయి. ఈ క్రమంలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఎమ్మెల్యే తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండలం కుదునూరు, దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామాల్లో భారీ ధర్నాలు నిర్వహించారు.ఈ ఆందోళనల్లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ పాల్గొని మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే తీరును తీవ్రస్థాయిలో ఎండగట్టారు. నియోజకవర్గంలో నెలకొన్న



దుస్థితిపై వారు ధ్వజమెత్తిన ప్రధానాంశాలు.నరకప్రాయంగా ప్రధాన రహదారులు. భద్రాచలం నుంచి వాజేడు వరకు విస్తరించిన ప్రధాన రహదారి కనీస మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారింది. అత్యవసర వైద్యం కోసం రోగులను, గర్భిణులను తరలించాలన్నా వాహనాలు నడవలేని దుస్థితి నెలకొంది. నిత్యం వేలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నా స్థానిక శాసనసభ్యుడికి చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. పీఏల దందా. కమీషన్ల రాజ్యం. ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కాకుండా కమీషన్ల వసూలు అడ్డాగా మారిందని ఆరోపించారు. ఎమ్మెల్యే అనుచరులు, పీఏలు అధికారులు, కాంట్రాక్టర్ల వద్ద నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నారని, ఎమ్మెల్యే అండదండలతోనే ఈ దోపిడీ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోందని ధ్వజమెత్తారు. విచ్చలవిడిగా ఇసుక మాఫియా గోదావరి తీరంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోందని, ఎమ్మెల్యే సొంత ఏజెంట్లను రంగంలోకి దించి అక్రమ సంపాదనకు తెరలేపారని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న భారీ ఇసుక లారీల వల్ల అంతర్గత రోడ్లు ధ్వంసమై, ట్రాఫిక్ సమస్యలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిన తాలిపేరు ఆయకట్టు ఏజెన్సీ అన్నదాతల జీవనాడి అయిన తాలిపేరు ప్రాజెక్టు నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గేట్ల నిర్వహణ, కాలువలమరమ్మతులను గాలికొదిలేయడంతో చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు అప్పుల ఊబిలోకికూరుకుపోతున్నా ఎమ్మెల్యే నిర్లిప్తత వీడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారితే గ్రామాలు బాగుపడతాయని, కోట్లాది రూపాయల నిధులు వస్తాయని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని నేతలు స్పష్టం చేశారు. నియోజకవర్గ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారగా, ఎమ్మెల్యే పరివారం మాత్రమే ఆర్థికంగా బలపడుతోందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి స్వలాభమే పరమావధిగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారనివారు హెచ్చరించారు.

# గిరిజన సంక్షేమ శాఖ విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు వారం రోజులలో యూనిఫాం అందేలా చూడాలి. .. ఐటీడీఏ పీవో బి రాహుల్,

**అక్షర కలం / భద్రాచలం**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల యూనిఫామ్స్ పంపిణీ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత ఏటిడిఓ, హెచ్ఎం, వార్డెన్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ హెచ్చరించారు.శుక్రవారం నాడు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల విద్యార్థులకు యూనిఫామ్ తో పాటు కల్పించవలసిన మౌలిక వసతులపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీలోగా ప్రతి ఇన్స్టిట్యూషన్లో విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా యూనిఫామ్ అందేలా సంబంధిత హెచ్ఎం బాధ్యత తీసుకోవాలని, విద్యార్థుల యూనిఫామ్ పంపిణీ బాధ్యత తీసుకున్న ఏపీఎంలు, ఎస్ హెచ్ జి గ్రూపు మహిళలను అధిక



సంఖ్యలో నియమించి త్వరగా యూనిఫామ్ కుట్టి త్వరితగతిన పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. సంబంధిత ఏ టి డి వో లు హెచ్ఎంలు వారి పరిధిలో ఉన్న జిపిఎస్, ఏ హెచ్ ఎస్ పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షించి ఉద్దీపకం, విద్యార్థులకు యూనిఫామ్ తయారీ పంపిణీ మరియు వారధికి సంబంధించిన సబ్జెక్టులు విద్యార్థులకు బోధిస్తున్నది లేనిది చూడాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో టీచర్లు తక్కువ ఉన్నచోట విద్యార్థులకు చదువుకు ఇబ్బంది కలగకుండా సర్దుబాటు చేయడం జరిగిందని, హెచ్ఎంలు రిలీవ్ చేసిన టీచర్లు వెంటనే జాయిన్ కావాలని, రిలీవ్ అయి జాయిన్ కానీ టీచర్లకు సెలవు కింద పరిగణించి వారి వేతనము నిలుపుదల చేయాలని ఏటీడీవోలకు ఆదేశించారు. హెచ్ఎంలు గనుక రిలీవ్ చేయకపోతే హెచ్ఎం లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏటీడీవోలు, హెచ్ఎంలు మీ పరిధిలో ఉన్న పాఠశాలలను పర్యవేక్షించినప్పుడు తప్పనిసరిగా ఫోటోలు గ్రూపులో పెట్టాలని,లేనియెడల మీరు విధులు సక్రమంగా చేయడం లేదని అనుకోవలసి వస్తుందని అన్నారు. సంబంధిత ఏ టి డి వో లు, హెచ్ఎంలు బాధ్యతగా పనులు చేయాలని, విధులు నిర్వహించని వారిపై సీరియస్ యాక్షన్ తీసుకునే వరకుకాలయాపన చేయవద్దని హెచ్చరించారు.ఈ నెలలో సీఎంతో సమీక్ష ఉన్నందున ట్రైబల్ వెల్ఫేర్ ఇన్స్టిట్యూషన్లలో తప్పనిసరిగా విద్యార్థులందరికీ యూనిఫామ్ అందేలా చూడాలని అన్నారు. ఏపీఎంలు సమయాన్నికూలంగా యూనిఫామ్ లు పంపిణీ చేయాలని, యూనిఫామ్ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత హెచ్ఎంలు వెంటనే డిడి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.వర్షాకాలం నడుస్తున్నందున ప్రతి ఇన్స్టిట్యూషన్లో మెనూ సక్రమంగా పాటించాలని, పిల్లలు ఎవరు రాత్రిపూట బయటికి రాకుండా చూడాలని, పిల్లలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీలకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని, పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ నిధులు వచ్చి ఉన్నాయని, సంబంధిత హెచ్ఎం, వార్డెన్ లు ఆశ్రమ పాఠశాలల్లో మీ సేవ కేంద్రం ద్వారా క్యాంపులు పెట్టించి, ప్రతి పిల్లవాడికి కులము, నివాసము మరియు ఇన్కమ్ సర్టిఫికెట్లు సంబంధిత ఎమ్మార్వో లను సమన్వయం చేసుకొని జారీ అయ్యేలా చూడాలని, క్యాంపులు పెట్టే సమయానికి పిల్లల యొక్క డాక్యుమెంటేషన్ వారి తల్లిదండ్రులకు తెలియజేసి తెప్పించుకోవాలని అన్నారు. సంబంధిత ఏటిడీవోలు ముఖ్యంగా యూనిఫాం ఉద్దీపకం, వారధి వర్క్ బుక్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థుల చదువుకు ఆటంకంశీ కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్అధికారినిచందన,సంబంధిత ఏటీడీవోలు, హెచ్ఎం, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఎస్, బీజేపీ మతోన్మాద ముసుగులో అంబేద్కర్ పై మనువాద దాడిని ఖండించండి

**అంబేద్కర్ పై హమారా ప్రసాద్ దాడిని నిరసిస్తూ ఖమ్మంలో కెవిపిఎస్ నిరసన**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఆర్ ఎస్ ఎస్ బీజేపీ మతోన్మాద ముసుగులో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా బి ఆర్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ అనే మతోన్మాది 'కల్పిత నాయకుడు అంబేద్కర్' అనే పేరుతో బుక్ ను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన దుశ్చర్య అని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ గేట్ వద్ద కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ బీజేపీ కనుసన్నలలో ఉద్దేశపూర్వకంగానే దళితులపైన, మహిళలపైన, మైనార్టీలపైన బిజెపి పాలిత రాష్ట్రాల్లో యదేచ్ఛగా దాడులు, హత్యలు, అత్యాచారాలూ కొనసాగుతున్నాయని అంతటితో ఆగకుండా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై మనువాద ముసుగులో కల్పిత రాతలు రాయిస్తున్నారని వారు దుయ్యబట్టారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగం యొక్క మూల స్థంభాలైన లౌకికవాదం, సమైక్యవాదం, ఆర్థిక, సామాజిక న్యాయం వంటి మౌలిక అంశాలపై దాడిని ముప్పేట కొనసాగిస్తూ తన మనువాద ఎజెండాను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని వారు విమర్శించారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలతో బుక్ ముద్రణకు పాల్పడిన హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నగర నాయకులు రేడపంగి ప్రకాష్, సుభాష్ పివాల్, చెరుకుపల్లి వీరభద్రం, గుమ్మడి బిక్షం, హెచ్ వెంకటేశ్వర్లు, సిద్దెల రాజు, మాచర్ల గోపాల్, జె వెంకన్న బాబు, జిల్లా ఉపేందర్, రాందాస్, ఆరేంపుల సురేష్, రామకృష్ణ, స్వామి, నాగేశ్వరరావు, రాంబాబు, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.







# సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించాలని ఇందిరా నగర్ జీపి సర్పంచ్,కార్యదర్శి లకు వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నేతలు.



**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు మండలంలోని పట్టణ శివారు ప్రాంతమైన స్థానిక ఇందిరా నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ లో సీపీఎం పార్టీ అధ్వర్యంలో సర్వే చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కి వెళ్లి సర్పంచ్ పాయం లలిత, పంచాయితీ కార్యదర్శి నాగమణి లను శుక్రవారం సిపిఎం నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం శాఖ కార్యదర్శి కొడెమ్ బోస్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఇల్లందు పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో సింగరేణి ప్రధాన కాలువ ప్రవహిస్తున్నదని సింగరేణి సంస్థ ద్వారా ఈ కాలువను నిర్మించాలని అప్పటి వరకు కాలువ లో పేరుకుపోయిన శిల్ట్ చెత్త చెదారం,ప్లాస్టిక్ కవర్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని , మిషన్ భగీరథ వారం 4రోజులు పంపులురావడం లేదని దానికి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని సిపిఎం నేత కోడం బోస్ వివరించారు. పాత పైప్ లైన్లు తొలగించి కొత్తవి వేయాలని, డౌన్ ఏరియా లో 4కరెంటు స్థంబాలు ఏర్పాటు చేయాలని, రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ఖాళీ ఇళ్లలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని, కోతులు, కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో 3వ వార్డు సభ్యులు సోమ సుజాత, 4వార్డు సభ్యులు శ్రీకాంత్ పాసి, సీపీఎం సీనియర్ నాయకులు అబ్బాస్ సోమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో వేధిస్తున్నారు.... - బాధితుల ఆవేదన




**అక్షర కలం/ ఖమ్మం రూరల్:**

అక్రమ కేసులతో కూసుమంచి ఎస్ఐ వేధిస్తున్నారని కూసుమంచి మండలం, కేసవాపురం గ్రామానికి చెందిన మందపల్లి శ్రీనివాసరావు, రజనీ, మందపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు . ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు వేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన పోటు ప్రదీప్, పోటు తిరుమలరావు అనే ఇద్దరు వ్యక్తులు రాళ్ళు, కర్రలతో తమ భూమిలోకి వచ్చి గొడవ చేసారని, వారిపై పోలీసులకు పిర్యాదు పట్టించుకోలేదని తెలిపారు. పైగా తామే దాడి చేశామంటూ అసత్య ఆరోపణలు చేస్తూ ప్రదీప్, తిరుమలరావు మాపై కూసుమంచి పోలీసులకు ఫి ర్యాదు చేశారని తెలిపారు ?ఈ ఘటనపై తా ము ఉన్నతాధికారులైన డీజీపీకి 03.11.2025 న ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.. ?ఈ విషయం తెలిసి, కక్ష సాధింపు చర్యగా కూసుమంచి ఎస్సై తమపై అక్రమ సెక్షన్లతో కేసు నమోదు చేసారని, ఇటీవల కోర్టు నుంచి ఈ కేసు గురించి ఛార్జిషీట్ వచ్చిందంటూ తమను స్టేషన్ పిలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ? తహశిల్దార్, సర్వేయర్ గ్రామానికి వచ్చి విచారణ చేసి, తమకు వ్యతిరేకంగా, ప్రదీప్ కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చారని ఆరోపించారు. అబద్ధపు సంఖ్యలతో, ఎస్సారెస్పీ కాలువ ఉన్న భూమిని మట్టి రోడ్డుగా మాత్రమే చూపుతూ అధికారులు తప్పుడు నివేదికలు తయారు చేశారనీ ఆరోపించారు. ?మాకు జరిగిన ఈ అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ కేసులను తొలగించి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

# యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలి

## అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలి.

## రేపల్లె ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలి.

## ప్రతి మండలంలో పౌర హక్కుల దినం నిర్వహించాలి.

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించే నిధులను సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సంబంధించిన ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీస్, తదితర అంశాలపై శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు, బాధితులకు పరిహారం చెల్లించడం విషయంలో నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో స్పందించి ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వం రూ.2 వేల కోట్ల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను బడ్జెట్లో కేటాయించిందని, సంబంధిత వర్గాల వార్డుల్లో సీసీ రహదారులు, డ్రైనేజీలు, తదితర నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపితే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీల్లో వివిధ విభాగాల్లో విధులను నిర్వహిస్తున్న కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రోత్సహించేందుకు, విదేశీ విద్యానిధి పథకంకు ఎప్పటికప్పుడు నిధులు సమకూరేలా ప్రభుత్వంతో మాట్లాడుతానన్నారు.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లోనూ



అర్హులైన విద్యార్థులందరికీ ఉచిత విద్య అందేలా పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. దళితులు, గిరిజనులకు సంబంధించిన భూ సమస్యల పరిష్కారంలోనూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని రెవెన్యూ అధికారులను కోరారు. రేపల్లె ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాక ఉద్యోగం, వ్యవసాయ భూమి కూడా ఇచ్చేందుకు ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవించేలా ప్రతినెల అన్ని మండలాల్లో పౌర హక్కుల దినం నిర్వహించాల్సిందిగా జిల్లా అధికార యంత్రాంగానికి కమిషన్ చైర్మన్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమానికి ప్రభుత్వం కేటాయించే నిధులను వంద శాతం ఖర్చు పెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రతినెల అన్ని మండలాల్లో సివిల్ రైట్స్ డే కూడా తప్పకుండా నిర్వహించేలా చర్యలు చేపడతామన్నారు. గత ఏడాది కాలంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించి నమోదైన 53 కేసులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, బాధితులకు ఎక్స్గ్రేషియా చెల్లించడంలో సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించేందుకు డిఎస్పి స్థాయి అధికారులతో విచారణ చేయిస్తున్నామని, బాధితులకు న్యాయం జరిగేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి అవసరమైన కుల ధృవీకరణ పత్రాలు రెవిన్యూ అధికారులు ఇవ్వడమే కాక వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా సహకరిస్తున్నారన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి పర్యవేక్షణలో కూడా తరచూ జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించి షెడ్యూల్డ్ కులాలు, తెగల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రేపల్లె ఘటనపై బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయడమే కాక దాడికి పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు దళిత సంఘాల నేతలు కమిషన్ చైర్మన్ కు వినతిపత్రం అందజేశారు. రేపల్లె ఘటనకు సంబంధించి బాధ్యులపై కేసు నమోదు చేసినందున ప్రభుత్వం నుంచి అందే పరిహారంలో మొదటి విడతగా వచ్చిన రూ.25 వేల చెక్కును కమిషన్ చైర్మన్, కలెక్టర్, తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే వివిధ సంఘాల నేతలు కమిషన్ చైర్మన్, సభ్యులను సన్మానించి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. అంతకుముందు కమిషన్ చైర్మన్, సభ్యులు రేపల్లె గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, ఎన్జీవో ఆర్గనైజేషన్ మెంబర్ గంధం నాగరాజు, అదనపు కలెక్టర్లు మధుమోహన్ నర్సింగరావు అదనపు ఎస్పి శంకర్ ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కురుమన్న, శైలజ, మల్లికార్జున్, సురేష్ నాయక్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి నాగరాజు, కార్పొరేషన్ ఈవో సుదర్శన్, ఎస్టి అభివృద్ధి అధికారి యాదమ్మ, ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్లు, పాల్గొన్నారు.

## ఐడీఎస్ఎంటీ కాలనీలో ఘనంగా వినాయక ఉత్సవాలు







**గద్వాల్ టౌన్ అక్షరకలం**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడీఎస్ఎంటీ కాలనీలో వినాయక ఉత్సవాలు మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, పుష్పార్చనలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి వినాయకుడిని దర్శించుకుని అన్నదానంలో భక్తులకు భోజనాలు వడ్డించారు. ఆమెను కాలనీ మహిళలు శాలువాలతో సన్మానించారు. వినాయక లడ్డూ, చిన్న లడ్డూ, కలశం వేలంపాట ఉత్సాహంగా సాగగా.. లడ్డూను హనుమంతు రూ.16 వేలకు, చిన్న లడ్డూను లక్ష్మీ చెన్నకేశవులు రూ.5 వేలకు, కలశాన్ని హారిక రూ.500లకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవి కిషోర్ ముదిరాజ్, కాలనీ అధ్యక్షుడు రైల్వే నర్సింహులు, మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## లబ్ది దారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణి చేసిన కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్



**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ఈరోజు దౌదర్ పల్లి 7 వ వార్డు లో నందు రేషన్ దుకాణం లో కొత్త రేషన్ కార్డులను లబ్ది దారులకు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గారు మాట్లాడుతు ప్రతి నెల ప్రభుత్వం నుండి వచ్చే బియ్యం , రేషన్ సరుకులు లబ్ది దారులకు సక్రమంగా అందేవిదంగా చూడాలని డీలర్ కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపాల్, నాగరాజు, డీలర్ శ్రీనివాసులు, విఆర్ఓ బుడ్డన్న , లచ్చి , దౌలన్న, జయకృష్ణ, రామకృష్ణ, సుభాన్, బాబు, బుడ్డన్న, బాలరంగడు తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో దళిత కుటుంబం ఇంటి కూల్చివేతపై సమగ్ర విచారణ

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన ఇంటిని కూల్చివేసిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ బక్కి వెంకటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. దళిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే గుర్తించి, బాధిత కుటుంబానికి నూతన పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడంతో పాటు రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలని వారు కోరారు. దళితుల హక్కుల పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రత్యేకంగా జోక్యం చేసుకుని వాస్తవాలను వెలికితీసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అఖిలపక్ష నాయకులు కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సామాజిక చైతన్య, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజాసంఘాలు, సామాజిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయవాదులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో నిరంతర అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, బహుజన రాజ్య సమితి నాయకులు వినోద్, కోళ్ల హుస్సేన్, వాల్మీకి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య, అవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు అతికూర్ రెహ్మాన్, టీపీఎఫ్ రాష్ట్ర కోశాధికారి ప్రభాకర్, సిఎల్‌సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సుభాన్, బీఆర్ఎస్ గంజిపేట రాజు, సీపీఐ(ఎంఎల్) బీరవెల్లి దానయ్య, భీమ్ ఆర్మీ మాచర్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## డీజేలకు అనుమతి లేదు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**...ప్రజల భద్రత, వృద్ధులు, చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డీజేలకు స్వస్తి పలకాలి:**

**...సాంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాలతో భక్తి భావాన్ని చాటుతూ శోభాయాత్రలు నిర్వహించాలి:**

**...జిల్లాలో 120 మంది డీజే యజమానులు, ఆపరేటర్లను బైండోవర్ చేసిన పోలీసులు:**

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,18)**

నారాయణపేట జిల్లా పరిధిలో గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, మత సామరస్యంతో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలకు, గణేష్ ఉత్సవ నిర్వాహకులకు సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. డీజేల స్థానంలో పరిమిత శబ్దంతో స్పీకర్లను ఉపయోగించుకోవడంతో పాటు, మన సంప్రదాయాలను ప్రతిబింబించేలా డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ నృత్యాలు,



ఇతర సంప్రదాయ కళారూపాలతో శోభాయాత్రలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయానికి బీజేపీ నాయకులు నాగురావు నామాజీ, సత్య యాదవ్, నందు నామాజీతో పాటు పలువురు యువకులు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో నేరుగా మాట్లాడి గణేష్ ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు, డీజేల నిషేధం, ప్రజల ఆరోగ్యం, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలను వివరించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు, గర్భిణీలు, యుక్త వయస్కులు తదితరుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక శబ్దంతో కూడిన డీజేలను వినియోగించకూడదని ఎస్పీ సూచించారు. గణేష్ పండుగ ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచే పండుగ. జిల్లాలో ఒక్క ప్రాణానికి కూడా నష్టం జరగకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఉత్సవాలు నిర్వహించాలి. ఒక్క ప్రాణం కోల్పోయినా ఆ కుటుంబానికి మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి అది విషాదమే. అలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా అందరూ పోలీసులకు సహకరించాలి" అని ఎస్పీ తెలిపారు గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రల సందర్భంగా డీజేలు వినియోగించరాదని సంబంధిత అధికారుల ద్వారా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయబడినట్లు ఎస్పీ తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో ద్వారా జారీ చేసిన ఉత్తర్వుల మేరకు డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డీజేలను ఏర్పాటు చేసి నిబంధనలను ఉల్లంఘించినా, నిషేధ ఉత్తర్వులను ధిక్కరించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఉత్సవ నిర్వాహకులు, డీజే యజమానులు, ఆపరేటర్లు ఈ విషయాన్ని తప్పనిసరిగా గమనించాలని సూచించారు. నిబంధనల అమలులో భాగంగా నారాయణపేట జిల్లా పరిధిలో ఇప్పటివరకు 120 మంది డీజే యజమానులు, ఆపరేటర్లను పోలీసులు బైండోవర్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## 'సరైన పోషణే బిడ్డ భవిష్యత్తుకు పునాది': ఉందేకోడులో గర్భిణీలు, బాలింతలకు అవగాహన :

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,18)**

నారాయణపేట జిల్లా, నర్వ మండల కేంద్రంలోని ముందెకోడు గ్రామంలో శుక్రవారం పోషణ మాసం సందర్భంగా ఉందేకోడు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-3 ఆధ్వర్యంలో 'బిడ్డ ఆరోగ్యం, ఎదుగుదల మరియు భవిష్యత్తుకు బలమైన పునాది -- సరైన పోషణ' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సరైన పోషణ, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రేమతో



కూడిన సంరక్షణ బిడ్డ ఎదుగుదలకు అత్యంత ముఖ్యమని గర్భిణీలు, బాలింతలు, మహిళలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, అంగన్వాడి టీచర్లు అనురాధ, బాలమణి, సుశీల, ఆశా కార్యకర్తలు మణెమ్మ, భీమమ్మ, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆరెకటిక సంఘం ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

### మండల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు ఈరకారి వెంకటేష్

**గండీడ్, సెప్టెంబరు 18. అక్షర కలం:**

గండీడ్ మండలంలోని ఆరెకటిక సంఘం సభ్యులందరూ సంఘం ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల ఆరెకటిక సంఘం అధ్యక్షుడు ఈరకారి వెంకటేష్ తెలిపారు. త్వరలో జరగనున్న మండల, జిల్లా స్థాయి ఆరెకటిక సంఘం ఎన్నికల్లో ప్రతి సభ్యుడు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల్లో ప్రతి సభ్యుడి ఓటు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఆరెకటిక సంఘం సభ్యుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. పేరు నమోదు కోసం ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు అవసరమని తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సంఘం సభ్యులు తమకు సంబంధించిన వివరాలను సంఘం నాయకుల వద్ద అందజేసి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. సంఘం ఐక్యత, అభివృద్ధి, బలోపేతానికి ప్రతి సభ్యుడి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రాజ్ శంకర్ జి రాజు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు
ప్రతి సభ్యుడి ఓటు -- సంఘం బలోపేతానికి బాట



# ఒకే రోజు 26 వినాయక మండపాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి పర్యటన

**యువత అన్ని రంగాల్లో ముందుకు రావాలి: వంగ రాజేశ్వర్ రెడ్డి**

**26 వినాయక మండపాలు... యువతతో మమేకం... సిద్దిపేటలో వంగ రాజేశ్వర్ రెడ్డి సందడి!**



**అక్షర కలం సిద్దిపేటసెప్టెంబర్18:**

వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గంలో వంగ రాజేశ్వర్ రెడ్డిఒకే రోజు 26 వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, యువతతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఉత్సవాల నిర్వహణ, స్థానిక పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. సిద్దిపేట పట్టణంలోని 5వ వార్డు శ్రీనగర్ కాలనీ, 7వ వార్డు మారుతి నగర్, 15వ వార్డు గాడిచర్లపల్లి, 25వ వార్డు భరత్ నగర్, 17వ వార్డు వివేకానంద కాలనీ తదితర ప్రాంతాల్లోని వినాయక మండపాలను ఆయన సందర్శించారు. 17వ వార్డు వివేకానంద కాలనీలో కౌన్సిలర్ కొత్తపల్లి వేణుగోపాల్ కలిసిమండపాన్నిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి యువతతో మాట్లాడుతూ, యువత తమ ప్రతిభను గుర్తించి విద్య, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా సాగాలని ఆయనఆకాంక్షించారు. మండపాల నిర్వాహకులు,యువత వంగ రాజేశ్వర్ రెడ్డిని ఆప్యాయంగా స్వాగతించి తమతో ముచ్చటించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఒకే రోజు 26 మండపాల సందర్శనతో సిద్దిపేట పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన పర్యటన కొనసాగింది.

# విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంటర్‌ప్రెన్యూర్షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్**

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎంటర్‌ప్రెన్యూర్షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ (ఇూఇూ)పై వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష అధ్యక్షతన, మీవీజు మంత్రిత్వ శాఖ సెల్ గద్వాల ఆధ్వర్యంలో, వాణిజ్యశాస్త్రం, ఆర్థికశాస్త్ర విభాగాల సమన్వయంతో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా మీవీజు తెలంగాణ అసిస్టెంట్ డైరెక్టర్ సంజయ్



మక్వానా, జోగులాంబ గద్వాల జిల్లా లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజర్ అనిమి రెడ్డి హాజరై విద్యార్థులకు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన అవకాశాలు, విధానాలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం మీవీజు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న ౣవీజు౯ూ, ౣవీ–వీఖణ౼ూ, నేషనల్ ౣజ/ూ హబ్, ౣవీ విశ్వకర్మ, ౼ూవీూ తదితర పథకాల గురించి వివరించారు. ఖణ౼ూవీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా మీవీజు నమోదు చేసుకునే విధానాన్ని కూడా విద్యార్థులకు తెలియజేశారు. ఎస్ఎస్‌టీ జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి ఆన్‌లైన్ డిజిటల్ మార్కెటింగ్‌పై, ఎఫ్ఎల్‌సీ ప్రతాప్ గౌడ్ బ్యాంకింగ్ అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ భాష మాట్లాడుతూ విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మీవీజు పథకాలను సద్వినియోగం చేసుకుని యువత విజయవంతమైన ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జుణజ కన్వీనర్ వి. సురేందర్ రెడ్డి, ఆర్థికశాస్త్ర విభాగాధిపతి జి.టి. పద్మ, అధ్యాపకులు తిరుపతయ్య, నాగరాజు, పెద్ద వెంకటేష్, రాజేష్‌తో పాటు వాణిజ్యశాస్త్రం, ఆర్థికశాస్త్ర విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల కోసం గద్వాల గడ్డపై సింహగర్జన

**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

బీసీల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం గద్వాలలో నిర్వహించిన బీసీ సింహగర్జన విజయవంతమైంది. డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హన్మంతరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీల హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ మార్గంలో ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల పాటు సభలు,



సమావేశాలు నిర్వహించి చైతన్య కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణి చౌరస్తాలోని పూలే, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌కు ఓబీసీ డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఓబిసి రుద్ర సంతోష్,టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్,మహబూబ్‌నగర్ డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్,రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘ్ స్టేట్ చైర్మన్ రాజేందర్ ప్రసాద్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, టిపిసిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఇంచార్జ్ కొండేటి మల్లయ్య,టిపిసిసి ఓబిసి కన్వీనర్ ధనలక్ష్మి,మాజీ చైర్మన్ బండారి భాస్కర్,ఓబిసి వైస్ చైర్మన్ టి.సి.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్,వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హన్మంతు,మల్ల శ్రీనివాసులు,డిసిసి సభ్యులు రామేశ్వరమ్మ,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,గడ్డం కృష్ణారెడ్డి,శ్యామ్ కుమార్,అచ్చన్న గౌడ్, రామన్ గౌడ్, కొత్త గణేష్, గౌస్,మాబాషా,ఇసాక్,మోహిన్,కౌన్సిలర్లు,ఆయా గ్రామ సర్పంచులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు: - ధన్వాడ ఎస్సై మహేశ్వరి

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,18)**

ధన్వాడ: గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రల సందర్భంగా డీజేల వినియోగంపై నిషేధ ఉత్తర్వులు అమల్లో ఉన్నందున ధన్వాడ మండల ప్రజలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీసు శాఖకు సహకరించాలని ధన్వాడ ఎస్సై మహేశ్వరి విజ్ఞప్తి చేశారు.



సుప్రీంకోర్టు ఆదేశాలు, నారాయణపేట ఆర్డీఓ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పండుగలు, ఉత్సవాల ఊరేగింపుల్లో డీజేల వినియోగంపై నిషేధం అమల్లో ఉందని ఎస్సై తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన మరియు సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. డీజేలకు స్వస్తి పలికి, సంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు. అధిక శబ్దంతో కూడిన డీజేలు ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు మరియు అనారోగ్యంతో ఉన్నవారిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున డీజే సంస్కృతికి దూరంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే ధన్వాడ మండల పరిధిలోని డీజే నిర్వాహకులందరికీ నిషేధ ఉత్తర్వులపై అవగాహన కల్పించడంతో పాటు, తహసీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయడం జరిగిందని ఎస్సై మహేశ్వరి తెలిపారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సామరస్యపూర్వకంగా నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిగా సహకరించాలని ధన్వాడ ఎస్సై మహేశ్వరి కోరారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలి

**మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్**

**ఘనస్వాగతం పలికిన ఉత్సవ కమిటీ సభ్యులు**

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

ఖైరతాబాద్‌లో కొలువుదీరిన బడా గణేష్‌ను మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఉత్సవ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు నీలం మధుకు



తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైరతాబాద్ బడా గణేష్ ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులను ఆకర్షించే మహా గణపతిగా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, ఈ పవిత్ర క్షేత్రాన్ని ప్రతిసారిలాగే ఈ సారి కూడా దర్శించుకోవడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవా భావానికి ప్రతీకగా నిలుస్తాయని పేర్కొంటూ, ప్రతి ఇంటా విఘ్నేశ్వరుని కృపతో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, ఫౌండర్ వీణ మాధురి, రాజశేఖర్, మొగోల్, రాజు, బాబుల్, సందీప్, రాకేష్, అభిషేక్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని ఉత్సవాలు

**వరసిద్ధి వినాయకుడికని దర్శించుకున్న ఆర్‌డీఓ శ్రీనివాసరావు...డిసిపి ఏ భాస్కర్**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18:

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని చున్నంబట్టివాడ 100 ఫీట్ల రోడ్డులో అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం సమీపంలో గణపతి నవరాత్రి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. అంజనీ పుత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయకుడిని శుక్రవారం మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శ్రీనివాసరావు, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ లు దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ, డిసిపి లు మాట్లాడుతూ, అంజనీపుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కాలనీవాసులంతా ఐక్యంగా ఒకచోట చేరి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐకమత్యం, సోదరభావాన్ని పెంపొందించడంతోపాటు ప్రశాంత వాతావరణానికి దోహదం చేస్తాయన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు నిరంతరంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో ఐక్యత, సద్భావన మరింత పెరుగుతాయని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులను అభినందించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో తమను భాగస్వాములను చేసి, స్వామివారి సేవలో పాల్గొనే అవకాశం కల్పించిన అంజనీపుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంజనీపుత్ర ఎస్టేట్



చైర్మన్ గుర్రాల శ్రీధర్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, శ్రీమద్భగవద్గీత పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర ఎస్టేట్ నిర్వాహకులు, కాలనీ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.



# 97 జీవోను రద్దు చేసే వరకు విద్యార్థుల ఉద్యమం ఆగదు

**రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ విద్యార్థుల హెచ్చరిక**




**అక్షర కలంసిద్దిపేట సెప్టెంబర్18:**

విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్న ప్రభుత్వం జారీ చేసిన 97 జీవోను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు శుక్రవారం భారీ ఆందోళన చేపట్టారు. క్లాసులను బహిష్కరించి కళాశాల ముందు బయటాయించారు. 97 జీవోను రద్దు చేయాలి", "మా భవిష్యత్తును కాపాడాలి", "విద్యార్థుల ఐక్యత వర్ధిల్లాలి" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. 97 జీవో వల్ల పాలిటెక్నిక్ విద్యార్థులకు, విద్యా వ్యవస్థకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవో విద్యార్థుల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు గండి కొడుతోందని ఆరోపించారు. 97 జీవోను తక్షణమే, బేషరతుగా రద్దు చేసే వరకు తమ ఉద్యమం ఆగబోదని, రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సృష్టికర్తకు ఘన నివాళి - ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్ 18:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ సంఘం సభ్యులు మాట్లాడుతూ సృష్టికి మొదటి శిల్పి, దేవ శిల్పి అయిన విశ్వకర్మ భగవానుని జయంతిని ప్రతి సంవత్సరం భక్తి శ్రద్ధలతో జరుపుకుంటాము. దేవతల కోసం ఇంద్రపురి,ద్వారకా నగరం, పుష్పక విమానం వంటి అద్భుతాలను సృష్టించిన గొప్ప సృజనకర్త ఆయన. ఈ రోజు కేవలం ఒక జయంతి మాత్రమే కాదు, శ్రమకు, నైపుణ్యానికి, చేతి పనితనానికి ఇచ్చే గౌరవం. మన సమాజానికి మూలస్తంభాలు అయిన కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులు అనే ఐదు వృత్తులకు ఆయనే ఆదిగురువు. వారి చేతి నైపుణ్యంతోనే ఈ ప్రపంచం అందంగా, బలంగా నిలబడింది. విశ్వకర్మల కష్టాన్ని, నైపుణ్యాన్ని గౌరవించుకుందాం. వారి వారసత్వాన్ని కాపాడుకుందాం. విశ్వకర్మ భగవానుని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ, విశ్వకర్మ బంధువులందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతిలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**



ఇల్లందు మండలంలోని విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు, డెలివరీ మహిళలకు, చిన్న పిల్లలకు పోషకాహారాలు ఎంతో విలువైనవి అని సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు అన్నారు . ఐసిడిఎస్సి అసిస్టెంట్ సిడిపిఓ అర్చన ఆధ్వర్యంలో శుక్రవారం విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ లో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసం పోషకాహారం మాసంగా అంగన్వాడీ నిర్వహిస్తారని ప్రతి తల్లికి పిల్లలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని మహిళా తల్లి అయిన క్షణం నుండి పిల్లల మూడు సంవత్సరాల వరకు అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో పోషకాహారాలు అందిస్తారని, అది పూర్తిస్థాయిలో అందించినప్పటికీ వారు తమ ఇంటిలో రోజువారి తినే ఆహారంలో కూడా పోషకాహారాలు తప్పకుండా తీసుకోవాలని పాలు గుడ్లు విటమిన్ ఏ విటమిన్ డి తో ఎంతో ప్రయోజనం ఉంటుందని ఇళ్లల్లో దొరికే సాధారణమైన పోషక విలువలు కలిగిన ఆకుకూరలతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మునగాకు తోటకూర కరివేపాకు ఇతర ఆకుకూరల్లో కావలసిన పోషకాలు దొరుకుతాయని ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కొమరమ్మ, పీసీ ఇందు, చైల్డ్ వెల్ఫేర్ అధికారి సారిక, విజయ్ కారం పద్మ, ఉమా భాయ్, జి పద్మ, శ్రీలత, సుమతి, కృష్ణవేణి, సజన్య, అదేమ్మ, చంద్రకళ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

**మందమర్రి, సెప్టెంబర్ 18 అక్షర కలం:**



క్రమశిక్షణతో కూడిన క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఏరియాలోని కేకే గ్రూప్ ఏజెంట్ ఎండి ఖాదీర్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్ లోని లాన్ టెన్నిస్ కోర్టులో శుక్రవారం 62వ వార్షిక క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో భాగంగా నిర్వహించిన లాన్ టెన్నిస్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, తమ ఉద్యోగులు, కార్మికుల శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసానికి ఎల్లప్పుడూ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ?ఉద్యోగులకు మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ఆటలు ఎంతో దోహదపడతాయని, క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని, సింగరేణి తరపున కోలిండియా స్థాయి పోటీలో రాణించి, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. లాన్ టెన్నిస్ అనేది వేగం, ఏకాగ్రత, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే అద్భుతమైన క్రీడా అని, దీనిని ఆడడం వల్ల శరీరంలో చురుకుదనం పెరగడమే కాకుండా తక్షణ నిర్ణయాలు తీసుకునే మానసిక సామర్థ్యం, వ్యూహాత్మక ఆలోచనలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రతిరోజు టెన్నిస్ ఆడటం వల్ల గుండె ఆరోగ్యం మెరుగై, శరీరానికి కావాల్సినంత వ్యాయామం లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి, ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి ఎం కార్తీక్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్, వివిధ విభాగాల ప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉన్నత పాఠశాలలో సైబర్ ఒలింపియాడ్ పరీక్ష




**మందమర్రి, సెప్టెంబర్ 18 అక్షర కలం:**

పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైబర్ ఒలింపియాడ్ పరీక్షను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 48 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, ఒక విద్యార్థి గైర్హాజరు కావడంతో 47 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గదుల్లో పరీక్షను క్రమశిక్షణతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే పురుషోత్తం మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. సైబర్ ఒలింపియాడ్ వంటి పరీక్షలు విద్యార్థుల్లో లాజికల్ థింకింగ్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, కంప్యూటర్ సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు తమ సామర్థ్యాన్ని జాతీయ స్థాయి విద్యార్థులతో పోల్చుకొని మరింత మెరుగుపరుచుకోవచ్చున్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులను ఇలాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలు మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసుల ప్రకారం హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాములు మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రానున్న 2 రోజులలో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేసి, కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ గ్రామంలో రీ-సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే ప్రక్రియను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో-రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

జిల్లాలో జాతీయ రహదారి 63 రహదారి నిర్మాణంలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి, ఆర్డిఓ శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63 విస్తరణలో అవార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18:**






ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహశీల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. అదేవిధంగా షెడ్యూల్డ్ కులముల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి, భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి, విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గల జిపి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రణాళికల రూపకల్పన .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పశుసంవర్ధక, ఉద్యానవన, మత్స్య, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమ శాఖల అధికారులతో గ్రామ సమృద్ధి, స్థితిస్థాపక ప్రణాళిక అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రజల జీవనోపాధి, ఆదాయ వనరులు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధిని మెరుగుపరిచే లక్ష్యంతో గ్రామ సమృద్ధి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల అవసరాలను జిల్లా స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు, కార్యక్రమాలతో అనుసంధానం చేసి గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాస్థాయి కమిటీ



సభ్యులు గ్రామాల అవసరాలు, సమస్యలను జిల్లా స్థాయిలో సమీక్షించాలని, గ్రామ పంచాయతీలు, స్వయం సహాయక సంఘాలు రూపొందించిన ప్రణాళికలను పరిశీలించాలని, ప్రతిపాదనలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు పంపించి సమన్వయం చేయాలని సూచించారు. వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యానవన, మత్స్య, విద్య, వైద్యం, త్రాగునీరు, పారిశుద్ధ్యం తదితర రంగాలకు సంబంధించిన అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని తెలిపారు. జీవనోపాధి, సామాజిక అభివృద్ధి, ప్రభుత్వ పథకాలతో ప్రణాళికను అనుసంధానం చేయాలని, వివిధ శాఖల నుంచి వచ్చే పథకాలు, నిధులను గ్రామ సమృద్ధి ప్రణాళిక అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమృద్ధి ప్రణాళిక అమలు, పురోగతిని జిల్లా స్థాయిలో పర్యవేక్షించాలని, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి వచ్చిన ప్రతిపాదనలను జిల్లా, మండల స్థాయిలో సమన్వయం చేయాలని సూచించారు. గ్రామ సమృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల సమ్మిళితంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, ఉద్యానవనం, వైద్యం, విద్య, నీటి పారుదల, మున్సిపల్, ఎంఎస్ఎంఈ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లా స్థాయి సీనియర్ అధికారులకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించాలన్నారు. మండల స్థాయిలో ప్రణాళిక అమలు పురోగతిని సమీక్షిస్తూ, గ్రామసభల ద్వారా వచ్చిన ప్రతిపాదనలు, సంబంధిత శాఖల కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాలు, గ్రామపంచాయతీలు, సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామ అవసరాలను గుర్తించి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వనరులతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదలకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18:**

ఖరీఫ్ సీజన్ లో జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తో కలిసి జిల్లా పౌర సరఫరాలు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, సహకార, కార్మిక శాఖల అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సకాలంలో కొనుగోలు చేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన మౌలిక వసతులు, గన్నీ సంచులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ముందుగానే నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఆన్ లైన్ లో సక్రమంగా నమోదు చేసి, రైతులకు చెల్లింపులు నిర్ణీత సమయంలో జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించడం, ధాన్యం సేకరణ, నిల్వలు, మిల్లులకు తరలింపు తదితర అంశాలను సమన్వయం చేయాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ధాన్యం నాణ్యత, తేమ శాతం, ప్రమాణాలు, నిబంధనలు, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన ఏర్పాట్లను సంబంధిత సంస్థలతో సమన్వయం చేసి, కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ధాన్యం విక్రయానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో జరిగేలా బ్యాంకింగ్ వ్యవస్థను సమన్వయం చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా బ్యాంకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో తూకం, ధాన్యం రాక, నిల్వ, రవాణా తదితర ప్రక్రియలను సంబంధిత శాఖలతో సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్, బస్తాల తరలింపు తదితర పనులకు అవసరమైన హమాలీలు, కార్మికుల లభ్యతను నిర్ధారించి, కార్మికుల సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955